ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 55 | సోమవారం 24 నవంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715




## మానవ రూపంలోని దేవుడు
# శ్రీ సత్యసాయి

- శ్రీ సత్యసాయి సేవలను కొనియాడిన
- ఉప రాష్ట్రపతి రాధాక్రిష్ణన్..
- ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు..
- తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి..
- త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి..
- మంత్రి నారా లోకేష్..
- తమిళనాడు మంత్రి శేఖరబాబు..

**పుట్టపర్తి, నవంబర్ 23 :**

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి మహోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలు కనీవినీ ఎరుగని విధంగా అంబరాన్నంటాయి. భగవాన్ శ్రీ సత్యసాయి జన్మదిన వేడకలకు హాజరైన ఉపరాష్ట్రపతి సిపి రాధాక్రిష్ణన్, ఏపీ సిఎం నారాచంద్రబాబునాయుడు, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర మంత్రి నారాలోకేష్, తమిళనాడు మంత్రి శేఖర్‌బాబు తదితర ప్రముఖులు హాజరై శ్రీ సత్యసాయి శత జయంత్యోత్సవాల్లో పాల్గొని సాయి సేవలు కొనియాడారు. హిల్‌వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరందరూ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి బాబా సేవలను వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నానని అన్నారు. సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబా ఇక్కడికి రప్పించారని.. వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానని తెలిపారు. వసుధైక కుటుంబం భారతీయులకు మూలం.. సత్యసాయి బోధనల ద్వారా దాన్ని నిలబెట్టుకుందామన్నారు. 1926 నవంబర్ 23వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి ఈ పుణ్యభూమిలో ఒకలక్ష్యం కోసం అవతరించారు. ఈ పవిత్ర నేలపై 86 ఏళ్లు తన జీవనప్రమాణాన్ని సాగించి భగవాన్ సాయి సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించారు. జ్ఞానాన్ని బోధించి సన్మార్గం చూపించారు. సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తి మార్గంతో కోట్ల మంది జీవితాలను

మిగతా 2లో



## అవసరమైతే రాజకీయ పార్టీ పెడతా

- నిబద్ధత లేనివారి మాటలు వినొద్దు జగన్..
- ఏ రాజకీయ పార్టీనుంచి పిలుపు రాలేదు..
- కర్నూలు జిల్లాకు సైరా నరసింహారెడ్డి పేరు పెట్టాలి..
- శ్రీకాకుళంలో రెడ్డి సంక్షేమ భవనానికి ఖర్చు భరిస్తా..
- పవన్ కళ్యాణ్‌తో 20 ఏళ్ల స్నేహం ఉంది... విజయసాయిరెడ్డి..



**శ్రీకాకుళం, నవంబర్ 23 :**

తన రాజకీయ జీవితంపై మాజీ ఎంపీ, మాజీ వైసీపీ నేత విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతానికి తనకు ఏ రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన లేదని.. అవసరమైతే పార్టీ పెట్టడానికి తాను వెనకాడబోనని తేల్చి చెప్పారు. తనపై చాలా ఒత్తిళ్లు వచ్చాయని.. వాటికి ఏమాత్రం తలొగ్గలేదని స్పష్టం చేశారు. తన విషయంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ చుట్టూ ఉన్న కోటరీ ఆయన్ని డైవర్ట్ చేస్తోందని అభిప్రాయపడ్డారు. నిబద్ధత లేని వారి మాటలు వినవద్దని ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు విజయసాయిరెడ్డి హితవు పలికారు. ఆదివారం శ్రీకాకుళంలో విజయసాయిరెడ్డి (మిగతా 2లో)

## వీక్షిత్ భారత్ లక్ష్యం

- పౌరసేవకుల పాత్ర కీలకం..
- పరోక్షపన్ను వ్యవస్థ క్రమబద్ధీకరణ ఒక మైలు రాయి..
- పన్ను ఎగవేతదారులను అరికట్టాలి..
- వ్యక్తిగత శ్రేష్ఠతకంటే జట్టు శ్రేష్ఠతే మిన్న..
- కర్మయోగి సామర్థ్య నిర్మాణానికి ఒక అద్భుత వేదిక..
- నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి..




**గోరంట్ల, నవంబర్ 23 :**

భారత ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోని పాలసముద్రంలో ఉన్న నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు, మాదకద్రవ్యాలు (ఎన్ ఏ సిఐ ఎన్) లో వివిధ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీలను ఉద్దేశించి ప్రసంగించారు. 2024లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాలసముద్రంలో కొత్తగా నిర్మించిన ఎన్‌ఏ సిఐ ఎన్ ప్రాంగణాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, భారతదేశ కస్టమ్స్ జిఎస్టీ పరిపాలనకు సామర్థ్య నిర్మాణానికి కేంద్రంగా ఎన్‌ఏ సిఐ ఎన్ ఒక ప్రముఖ (మిగతా 2లో)

## అమరావతికి ఆర్థిక శోభ

### ఒకేసారి 12 బ్యాంకుల భవన నిర్మాణానికి శ్రీకారం

**అమరావతి, నవంబర్ 23 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి ప్రత్యేకమైన దృష్టి సారించింది. రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడానికి కేంద్ర సహకారాన్ని కూడా తీసుకుంటుంది. ఇందులో భాగంగా భారీ నిధులను సమకూర్చుకుంటూ రాజధాని అమరావతిలో మల్టీ కంపెనీలు భారీ పెట్టుబడులు పెట్టడానికి కీలక సంస్కరణలను అమలు చేస్తోంది. ఏపీ రాజధాని అమరావతిలో ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేసే దిశగా నిర్ణయం తీసుకున్న ఏపీ ప్రభుత్వం అమరావతిలో ఒకేసారి 12బ్యాంకుల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనుంది. ఇక ఈ కార్యక్రమానికి ఈనెల 28న కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ రానున్నట్టు



సమాచారం. ఆమె చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సంకల్పించింది. గత నెలలో ఈ కార్యక్రమం జరగాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. అయితే 12 బ్యాంకుల భవనాల నిర్మా ణానికి శంకుస్థాపన కార్యక్రమం సీతారామన్ ప్రత్యక్షంగా వచ్చి చేస్తారా లేకా, వర్చువల్ గా పాల్గొంటారా అనేది ఇప్పటివరకు (మిగతా 2లో)

## నాపూర్వ జన్మ సుకృతం

- ప్రభుత్వ సహకారం మరువలేనిది..
- ట్రస్టు పనితీరు అభినందనీయం
- సమన్వయ కృషితోనే విజయవంతం..
- అధికారుల శ్రమ, ఏర్పాట్లు అమోఘం...
- నా హయాంలో అవకాశం అదృష్టం..
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి..



**పుట్టపర్తి, నవంబర్ 23 :**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన భగవాన్ శ్రీసత్యసాయి శత జయంతి మహోత్స పండుగ తన హయాంలో నిర్వహించడం పూర్వ జన్న సుకృతంగా భావిస్తున్నానని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభంలోనే శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాలు ప్రభుత్వం నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరిన వెంటనే సిఎం చంద్రబాబునాయుడు అంగీకరించడంతోనే ఇంత (మిగతా 2లో)

## ఇక జనంతో జగన్

- 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే వ్యూహరచన..
- రానున్న జనవరి 26 నుంచి బస్సుయాత్రకు శ్రీకారం..
- 60 నియోజకవర్గాల్లో పార్టీ సమావేశాలు..
- 2027 జూలైలో పాదయాత్ర -2 కి ప్రణాళిక...



**అమరావతి, నవంబర్ 23 :**

ఏపీలో రాజకీయం కొత్త టర్న్ తీసుకుంటోంది. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ఇప్పటి నుంచే ప్రధాన పార్టీలు కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కూటమి నేతలు తామే 15 ఏళ్లు అధికారంలో ఉంటామని ధీమాగా చెబుతున్నారు. ఇటు మాజీ సీఎం జగన్ కూటమి పై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని విమర్శిస్తున్నారు. దీంతో.. 2027 లో పాదయాత్ర కు డిసైడ్ అయిన జగన్.. ఈ లోగానే పార్టీ కేడర్ వద్దకే వెళ్లి మమేకం అవ్వాలని నిర్ణయించారు. ఇందు కోసం రాష్ట్ర వ్యాప్త పర్యటన కు ముహూర్తం ఫిక్స్ చేసారు. మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 2024 ఎన్నికల ఫలితాల విశ్లేషణలో పార్టీ కేడర్ తో నాయకత్వానికి వచ్చిన గ్యాప్ గురించి గుర్తించారు. దీంతో.. ప్రతీ సందర్భంలోనూ ఈ సారి పార్టీ కేడర్ కే తొలి ప్రాధాన్యత ఉంటుందని (మిగతా 2లో)

# మానవరూపంలోని దేవుడు శ్రీ సత్యసాయి

(మొదటి పేజి (తరువాయి)

ప్రభావితం చేశారు. 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్ధనలు, కీర్తనలు, భజనలతో దైవ చింతన కలిగిన వ్యక్తిగా వ్యవహరించేవారు. 1940 మే 23న సత్యసాయి వయసు 14 ఏళ్లు.. అప్పుడే ఆయన సత్యనారాయణరాజుగా ఉన్న పూర్వాసన నామాన్ని వదలుకుని సత్యసాయిగా సాక్షాత్కరించారు" అని సీఎం చంద్రబాబు అన్నారు.దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారు. శ్రీ సతస్యాయి ఈ పుణ్యభూమిని ఎంచుకున్నారు. చిత్రావతి నది ఒడ్డున పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్యానికి నిలయంగా మార్చారు. మావన రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి బాబా.. బాబా శత జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం అందరి అదృష్టం. లవ్ ఆల్, సర్వ్ ఆల్వ్..హెల్ప్ ఎవర్, హర్ట నెవర్ అని సత్యసాయి బోధించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా సిద్ధాంతాలతో నూతన అధ్యాయం ప్రారంభించారు. 1960లో బాబా స్థాపించిన సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం వచ్చింది. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని కోరుకున్నారు. భగవాన్ మనోదర్శనం ద్వారా దేశ విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారు"" ఎవరూ పిలవకున్నా వారంతట వారే వచ్చి బాబా సిద్ధాంతాన్ని పాటించారు. డబ్బు, పేరు, పదవి ఉన్నా ఎక్కడా లేని ప్రశాంతత పుట్టపర్తిలో అందుకున్నారు. ఆయన లేకపోయినా ఆయన నింపిన స్ఫూర్తి ఉంది. ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్. శతజయంతితో పాటు ఈ రోజు మరో విశిష్టత ఉంది. ఈ ప్రశాంతి నిలయం నిర్మించి నేటికి 75 ఏళ్లు. ఆధ్యాత్మిక సంబరాలకు ఈ నిలయం వేదికైంది. భక్తుల బాధలకు, కష్టాలకు పరిష్కారం చూపే నిలయంగా మారింది. మానవ సేవే మాధవ సేవగా భావించే బాబా.. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా సేవలు మరింత విస్తరించారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు.విద్య నుంచి వైద్యం వరకూ, తాగునీటి నుంచి మానసిక సంతృప్తి వరకూ అందరికీ దక్కేలా చేశారు. దేశ విదేశాల్లో ట్రస్టు ద్వారా సేవలందించారు. 102 సత్యాసాయి పాఠశాలల్లో 60 వేలమంది విద్యార్థులు చదవుకుంటున్నారు.. వారికి ఉచిత విద్య అందిస్తున్నారు. ట్రస్ట్ ఆస్పత్రుల ద్వారా 3 వేల మందికి ప్రతిరోజూ వైద్య సేవలు అందిస్తున్నారు. దాహార్తిని తీర్చడానికి రూ.550 కోట్లతో ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 16 వందల గ్రామాల్లో 30 లక్షల మందికి పైగా నీరు అందిస్తున్నారు. చెన్నై డ్రికింగ్ మోడరేజేషన్ కు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాలు, 2 వేల కేంద్రాల్లో విస్తరించింది. సత్యసాయి ఇంటర్నేషన్ ఆర్గనేజేషన్ 10 జోన్లుగా ప్రపంచ దేశాల్లో సాయి సిద్ధాంతాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోంది" సీఎం చంద్రబాబు స్పష్టం





చేశారు.చాలా గర్వపడుతున్నా.. సత్యసాయికి ఈ రోజు 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉన్నారు. ఆయన సేవలను వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నా. సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబా ఇక్కడికి రప్పించారు. వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా. వసుధైక కుటుంబం భారతీయులకు మూలం. సత్యసాయి బోధనల ద్వారా దాన్ని నిలబెట్టుకుందాం." అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# వీక్షిత్ భారత్ లక్ష్యం... ఉపరాష్ట్రపతి సీ.పి. రాధాక్రిష్ణన్

(మొదటి పేజి (తరువాయి)

సంస్థగా అవతరించిందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. శిక్షణ పొందిన అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, అఖిల భారత సేవల పితామహుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని దేశం జరుపుకుంటున్నందున ఈ సంవత్సరం ప్రత్యేక ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. సర్దార్ పటేల్ దార్శనిక నాయకత్వం వలసరాజ్యాల భారతదేశాన్ని బలమైన, విక్షిత్ మరియు ఆత్మనిర్భర్ భారత్‌గా మార్చడానికి పునాది వేసిందని ఆయన అన్నారు.2026లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఉపరాష్ట్రపతి ప్రశంసించారు, దీనిని పౌర సేవల నియామకంలో "యోగ్యత, సమగ్రత మరియు న్యాయానికి సంరక్షకుడు"గా అభివర్ణించారు.సమ్మిళిత అభివృద్ధి అవసరాన్ని ఉపరాష్ట్రపతి నొక్కి చెప్పారు. సంపద సృష్టి మరియు సంపద పంపిణీ రెండూ సమానంగా ముఖ్యమైనవని ఆయన అన్నారు, మరియు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ సంపద సృష్టి మరియు జాతీయ పురోగతి కోసం సంపద పంపిణీ రెండింటిపై బలమైన ప్రాధాన్యత ఇచ్చారని ఆయన అన్నారు.ఉపరాష్ట్రపతి జిఎస్టీ ని దేశ పరోక్ష పన్ను వ్యవస్థను క్రమబద్ధీకరించిన ఒక మైలురాయి సంస్కరణగా అభివర్ణించారు. పన్ను ఎగవేతదారులను అరికట్టాలి మరియు శిక్షించాలి అని ఆయన నొక్కి చెప్పారు, సమాజం మరియు దేశం యొక్క శ్రేయోభిలాష కోసం చట్టాలు రూపొందించబడతాయని ఆయన అన్నారు. భూమి యొక్క చట్టాన్ని అమలు చేయాలి, ఈ బాధ్యత అధికారుల చేతుల్లో ఉందని ఆయన అన్నారు.వీక్షిత్ భారత్ 2047 దార్శనికతను సాకారం చేసుకోవడంలో పౌర సేవకుల పాత్ర గురించి మాట్లాడుతూ, దేశ అభివృద్ధి ప్రయాణం చివరి మైలు డెలివరీ, సమ్మిళిత వృద్ధి చుట్టూ కేంద్రీకృతమై ఉందని ఆయన అన్నారు.సంస్థలు మరియు దేశాలు సమిష్టి కృషి ద్వారా నిర్మించబడతాయని పేర్కొంటూ, వ్యక్తిగత శ్రేష్ఠత కంటే జట్టు శ్రేష్ఠతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రొబేషనర్లను ప్రోత్సహించారు.ప్రపంచం వేగంగా మారుతోందని, సాంకేతికత ప్రతిరోజూ అభివృద్ధి చెందుతుందని, అందువల్ల అధికారులు కొత్త అవసరాలను తీర్చడానికి తమను తాము నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. మెరుగైన పారదర్శకత మరియు పాలన కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, మెషిన్ లెర్నింగ్ మరియు బ్లాక్‌చెయిన్ వంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించాలని ఆయన అధికారులను



ప్రోత్సహించారు. ఎప్పుడైనా, ఎక్కడైనా సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఐగాట్ కర్మయోగిని "అద్భుతమైన వేదిక"గా ఆయన హైలైట్ చేశారు.తన ప్రసంగాన్ని ముగించిన ఉపరాష్ట్రపతి, దాదాపు 12 లక్షల మంది యుపిఎస్సీ అభ్యర్థులలో, ప్రతి సంవత్సరం కేవలం 1,000 మందిని మాత్రమే ఎంపిక చేస్తున్నారని పేర్కొంటూ, ప్రొబేషనర్ల అపారమైన కృషిని గుర్తించారు. 140 కోట్ల మందిలో, వారు ఇప్పుడు సమాజంలో అర్థవంతమైన మార్పు తీసుకురావడానికి అరుదైన అవకాశాన్ని కలిగి ఉన్నారని ఆయన అన్నారు. "గొప్ప శక్తితో గొప్ప బాధ్యత వస్తుంది" అని ఆయన వారికి గుర్తు చేస్తూ, ఈ అవకాశాన్ని దేశ సేవలో ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హెఆర్‌డీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్ ఆర్జీటి మంత్రి, శ్రీ నారా లోకేష్, భారత ఉపరాష్ట్రపతి కార్యదర్శి శ్రీ అమిత్ ఖరే, డైరెక్టర్ జనరల్, ఎన్ ఏ సిఐ ఎన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇద్దరి కలయిక భారీ హైప్




**హైదరాబాద్, నవంబర్ 23 :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, భారత్ రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ మంత్రి కేటీఆర్ భేటీ.. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. వైఎస్ జగన్– కేటీఆర్ కు సంబంధించిన ఫొటోలు ఈ రెండు పార్టీలకు చెందిన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లల్లో విపరీతంగా సర్కులేట్ అయ్యాయి. ఆయా పార్టీల అభిమానులు, సోషల్ మీడియా ప్రతినిధుల కామెంట్లతో వైరల్ అయ్యాయి.వైఎస్ జగన్ ప్రస్తుతం బెంగళూరులో ఉన్నారు. బెంగళూరు శివార్లలోని తరహుణిసెలో సర్జ్ స్టేబుల్స్‌లో ఏర్పాటైన ఓ ప్రైవేట్ ఈవెంట్ కు హాజరయ్యారు. అదే కార్యక్రమంలో కేటీఆర్ కూడా పాల్గొన్నారు. సర్జ్ ఈక్వెస్ట్రియన్ లీగ్ గ్రాండ్ ఫైనల్‌కు వీరిద్దరూ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇండియన్ షో జంపింగ్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ ఈవెంట్ ఏర్పాటైంది. ఈ పోటీల్లో జాతీయ, అంతర్జాతీయ రైడర్లు పాల్గొన్నారు. ఇంటర్నేషనల్ కేటగిరీలో ఎడ్వర్డ్ ష్మిట్జ్, అనస్తాసియా బోండారివా, జైన్ షాజీ సమీర్, వాలెంటిన్ మార్కాట్ వంటి నలుగురు రైడర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఆఫ్ ది అట్రాక్షన్ గా నిలిచారు వైఎస్ జగన్, కేటీఆర్. ఈవెంట్ ఆరంభం నుంచి ముగిసిపోయేంత వరకూ ఇద్దరూ కలిసే ఉన్నారు. సరదాగా మాట్లాడుతూ కనిపించారు. రాజకీయాలతో బిజీగా గడిపే ఈ ఇద్దరు పొలిటికల్ జెయింట్లు.. ఇక్కడ కలివిడిగా గడిపారు. వైఎస్ జగన్ తో సమావేశం కావడంపై తాజాగా స్పందించారు కేటీఆర్. ఆయనను అన్న గా సంబోధించారు. ఈ భేటీ గొప్పగా జరిగిందని అన్నారు. బెంగళూరులో ఓ ప్రైవేట్ ఈవెంట్ లో జగన్ అన్నను కలుసుకోవడం గొప్పగా అనిపించిందని కేటీఆర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వైఎస్ జగన్– కేటీఆర్ కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లల్లో విపరీతంగా సర్కులేట్ అయ్యాయి. 2028లో కేటీఆర్, 2029లో వైఎస్ జగన్ మళ్లీ తమ తమ రాష్ట్రాల్లో అధికారంలోకి రాబోతోన్నారనే ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేస్తోన్నారు.



# దూసుకొస్తున్న మరో తుఫాన్



**విజయవాడ, నవంబర్ 23 :**

మరో తుఫాను ముప్పు వెంటాడుతోంది. మొన్న మొంథా తుఫాన్ ఏపీలో విధ్వంసం సృష్టించగా.. ప్రస్తుతం సెనియార్ తుఫాన్ ఏపీవైపుకు దూసుకొస్తుంది. బంగాళాఖాతంలో అండమాన్ సమీపంలో శనివారం ఉదయం అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతూ సోమ వారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. తర్వాత అదే దిశలో పయనిస్తూ బుధవారం నాటికి మరింత బలపడుతుందని అంచనా వేస్తోంది. ఇది తుపానుగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.కాగా, ఈ తుఫానుకు 'సెన్‌యార్' గా వాతావరణ శాఖ పేరు ఖరారు చేసింది. అయితే, తుపాను తీరం దాటే ప్రాంతంపై ఇంకా స్పష్టత రాలేదని నిపుణులు చెబుతున్నారు. ఇది సముద్రంలోనే దిశ మార్చుకునే అవకాశముందని చెబుతున్నారు. దీని ప్రభావంతో ఈ నెల 28 నుంచి డిసెంబరు 1 వరకు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఆదివారం ప్రకాశం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. కాగా, కే మొంథా తుపాను ప్రభావంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలు దెబ్బతిన్న పరిస్థితి నెలకొంది.మరోవైపు వాతావరణ శాఖ అధికారులుసైతం హెచ్చరికలు జారీ చేశారు. ఏపీపై తుపాను ప్రభావం ఉండే అవకాశం ఉందని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. తెలంగాణలో కూడా వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం, సోమవారం రాష్ట్రంలోని కొన్ని దక్షిణ జిల్లాలలో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇప్పటికే బంగాళాఖాతం నుంచి తేమ గాలులు వీస్తున్నాయి. దీంతో చలి కాస్త తగ్గుముఖం పట్టింది. గురువారం రాత్రి నుంచి అన్ని ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగాయి. తుపాను తీవ్రత తగ్గే వరకు చలి తీవ్రత పెద్దగా ఉండకపోవచ్చని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం పంట చేతికొచ్చే సమయంలో మరో తుపాను సమాచారం తో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# అమరావతికి ఆమోద ముద్ర

(మొదటి పేజి (తరువాయి)

అమరావతి కేంద్రంగా కీలక నిర్ణయం జరగనుంది. కేంద్రం ఇప్పటికే అమరావతికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తోంది. ఇదే సమయంలో అమరావతి రైతులు కోరుతున్న విధంగా మరో కీలక నిర్ణయం ఆమోదానికి రంగం సిద్దమైంది. ఇందుకు వచ్చే నెలా పార్లమెంట్ సమావేశాలు వేదికగా మారనున్నాయి. కేంద్రం తీసుకునే ఈ నిర్ణయం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి అధికారికంగా ఆమోద ముద్ర పడనుంది. ఇది అమరావతి భవిష్యత్ కు కీలక మలుపు కానుంది.ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని అధికారికంగా ధ్రువీకరించే గెజిట్ బిల్లు పార్లమెంట్ లో ఆమోదం దిశగా కసరత్తు జరుగుతోంది. త్వరలో జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అమరావతి రాజధాని బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ వెల్లడించారు. ఈ బిల్లుకు సంబంధించి ప్రాథమికంగా కసరత్తు జరిగింది. కాగా, ప్రస్తుతం హెూం శాఖలో ఫైల్ క్లియర్ అయ్యిందని.. న్యాయ శాఖలో పరిశీలనలో ఉందని సమాచారం. ఈ గజెట్ ద్వారా అమరావతి ఇక ఏపీ శాశ్వత రాజధానిగా రాజ ముద్ర పడనుంది. రాజకీయంగా భవిష్యత్ లోనూ ఎలాంటి మార్పులకు ఎవరికీ అవకాశం ఉండదు. అమరావతి రైతులు చాలా రోజులుగా ఈ తరహా గజెట్ కోసం అభ్యర్థిస్తూ వచ్చారు. ఇప్పుడు కేంద్రంలో జరుగుతున్న కసరత్తు ఆధారంగా డిసెంబర్ పార్లమెంట్ సమావేశాల్లో నిర్ణయం వెలువడే అవకాశం కనిపిస్తోంది.ఇక, రైతులకు ఇచ్చిన హామీల అమలులో భారీ పురోగతి సాధించామని పెమ్మసాని తెలిపారు. ఇప్పటివరకు 98 శాతం మంది రైతులకు రిటర్న్ ప్లాట్ల పంపిణీ పూర్తయ్యిందని పేర్కొన్నారు. మిగి లిన రెండు శాతం సమస్యలను కూడా తొందరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే 15 ఏండ్లలో జనాభా పెరుగుదల, ఆర్థిక కార్యకలాపాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రవాణా, మౌలిక సదుపాయాలు, గ్రీన్ ఏరియాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.

# ఇక జనంతో జగన్

(మొదటి పేజి (తరువాయి)


జగన్ చెబుతూ వస్తున్నారు. కాగా.. ఏ ఏడాది జనవరి నుంచే జగన్ జిల్లాల పర్యటనలు చేసి.. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలో వారంలో రెండు రోజులు కేడర్ తో ఉంటానని ప్రకటించారు.అయితే.. కూటమి ప్రభుత్వం ఏర్పడి అప్పటికి ఆరు నెలలే కావటం తో నిర్ణయం వాయిదా వేసుకున్నారు. ఇక.. ఇప్పుడు రానున్న జనవరి 26వ తేదీ నుంచి జగన్ జిల్లాల వారీగా బస్సు యాత్రకు సిద్దం అయినట్లు సమాచారం. ఈ బస్సు యాత్ర ద్వారా దాదాపు 60 నియోజకవర్గాల్లో జగన్ పార్టీ సమావేశాలు నిర్వహించనున్నారు. స్థానిక ప్రజా సమస్యల పైన జగన్ స్పందించేలా కార్యక్రమం సిద్దం అవుతోంది.ఇక.. 2029 ఎన్నికల కోసం జగన్ ఇప్పటి నుంచే వ్యూహాలు అమలు చేస్తున్నారు. 2027 జూలై నుంచి పాదయాత్ర –2 కు సిద్దం అవుతున్నారు. ముందుగా పార్టీ కమిటీలు.. ఇంఛార్జ్ నియామకం పూర్తి చేయాలని డిసైడ్ అయ్యారు. జనవరి నుంచి బస్సు యాత్రగా ఎంపిక చేసిన నియోజకవర్గాల్లో తొలి విడతగా కేడర్ తో సమావేశాలు నిర్వహించనున్నారు. స్థానిక సమస్యలను తెలుసుకోవటం తో పాటుగా పార్టీలో కార్యకర్తల వాయిస్ వినిపించేందుకు వీలుగా కొత్త యాప్ ను ఆవిష్కరించేలా తాజా గా కసరత్తు ప్రారంభించారు.దాదాపు నాలుగు నెలల పాటు ఈ యాత్ర కొనసాగనుంది. జూలై లో పార్టీ ప్లీనరీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ యాత్ర ద్వారా పార్టీ కేడర్ కు తిరిగి జగన్ దగ్గర కావటంతో పాటుగా స్థానికంగా ఉన్న వివిధ వర్గాల వారితోనూ సమావేశాలు నిర్వహించనున్నారు. దీని ద్వారా కేడర్ ను స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం చేయటం.. స్థానికంగా పార్టీని బలో పేతం చేయటమే లక్ష్యంగా జగన్ సమావేశాలకు సిద్దం అవుతున్నారు. ఈ నిర్ణయం రాజకీయంగా కీలక మలుపుగా మారే అవకాశం కనిపిస్తోంది.

# అమరావతికి ఆర్థిక శోభ

(మొదటి పేజి (తరువాయి)

ఇంకా స్పష్టత రాలేదు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆర్బీఐ తో పాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా మొత్తం 25 జాతీయ, ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు, అధికారుల నివాస భవనాల నిర్మాణాలకు అమరావతిలో శంకుస్థాపన జరగనుంది.ఈ బ్యాంకు భవనాల కోసం స్థలం కేటాయించారు. చాలా బ్యాంకులు తమ స్థలాలను ఇప్పటికే సిద్ధం చేసుకుని నిర్మాణాలు ప్రారంభించేందుకు రెడీ అయ్యాయి. అయితే ఈ బ్యాంకులను ఏర్పాటు చేయడానికి భవన నిర్మాణాలకు 2014–2019 మధ్యలోనే స్థలాలు కేటాయించినప్పటికీ అప్పుడు పనులు ముందుకు సాగలేదు. ఆ తర్వాత వైసిపి ప్రభుత్వ హయాంలో వీటి కోసం ఒక అడుగు కూడా ముందుకు పడలేదు.ఇక ప్రస్తుతం బ్యాంకులకు ఒకేసారి అమరావతిలోని సిఆర్డిఏ ప్రధాన కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన సభా వేదికగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మొత్తం అన్ని బ్యాంకుల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఏపీ రాజధాని అమరావతిని ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో, ఇప్పటికే వివిధ బ్యాంకులకు కావలసిన, వారిని బ్యాంకులు ఏర్పాటు చేసుకోవడానికి ఏపీ ప్రభుత్వం ఆహ్వానించింది.ఈ శంకుస్థాపన కార్యక్రమం ముగిసిన వెంటనే నిర్మాణ పనులను కూడా ప్రారంభిస్తారు. ఈ బ్యాంకుల ప్రాజెక్టు అమరావతిలో ఏర్పాటు చేయడం ద్వారా ఇది రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో కీలకపాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం రాజధాని అమరావతిలో ఏపీ ప్రభుత్వం చేపట్టిన అనేక నిర్మాణ పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇక శంకుస్థాపన జరిగితే బ్యాంకుల నిర్మాణ కార్యక్రమాలు కూడా శరవేగంగా జరగనున్నాయి.

# నా పూర్వజన్మ సుకృతం



(మొదటి పేజి (తరువాయి)

గొప్పగా నిర్వహించగలిగామన్నారు. ప్రభుత్వం అనుమతించి, ఏర్పాట్లు ప్రారంభమైనప్పటి నుంచి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఇతర అధికారుల శ్రమ వెలకట్టలేనిదన్నారు. శ్రీ సత్యసాయి భక్తాదులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాల ఏర్పాటుకై శ్రమించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌తో పాటు, పలు శాఖల మంత్రులు అందరి కృషితోనే శతజయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించగలిగామన్నారు. నా జీవితంలో ఓ అపూర్వ ఘట్టంగా శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల నిర్వహణ నిలిచి పోతుందని పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలకు హాజరైన ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, గవర్నర్లు, కేంద్రమంత్రులు, ప్రముఖులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అన్నారు.

# రాజకీయపార్టీ పెడతా

(మొదటి పేజి (తరువాయి)

మాట్లాడుతూ.. ఏ రాజకీయ పార్టీ నుంచి తనకు పిలుపు రాలేదన్నారు.ఏపీలో పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్, అన్నమయ్య, అల్లూరి సీతారామరాజు, వైఎస్ఆర్ పేరుతో జిల్లాలు ఉన్నాయని.. కానీ సైరా నరసింహారెడ్డి పేరుతో జిల్లా లేదని గుర్తు చేశారు. కర్నూలు జిల్లాకు సైరా నరసింహారెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి సూచించారు. అలా చేస్తే ఒక స్వాతంత్ర్య సమరయోధుడిని గౌరవించినట్లు అవుతుందన్నారు. శ్రీకాకుళంలో రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానన్నారు.చాలా మంది తనపై చాలా సెటైర్లు వేస్తున్నారని.. ఎవరూ ఎన్ని అనుకున్నా తాను ప్రస్తుతం రైతును మాత్రమేనని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తనకు 20 ఏళ్ల స్నేహం ఉందన్నారు. తాను ఎప్పుడు పవన్ కల్యాణ్‌ను విమర్శించలేదన్నారు. శ్రీకాకుళంలో రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి తెలిపారు.

# ఏలూరు జిల్లాకు పవన్

**ఏలూరు, నవంబర్ 23 :**

ఏలూరు జిల్లాకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రానున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. సోమవారం మధ్యాహ్నం ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం ఐ.ఎస్.జగన్నాథపురంలో కొలువు తీరిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని ఆయన దర్శించుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత ఐఎస్ జగన్నాథపురంలో మ్యాజిక్ డ్రైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు.అంతకు ముందు సోమవారం ఉదయం 10 గంటలకు విమానంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా మధ్యాహ్నం 12 గంటలకు ఆయన ఐ.ఎస్.జగన్నాథపురం చేరుకుంటారు. ఇక్కడి కార్యక్రమం పూర్తయిన తర్వాత రోడ్డు మార్గం ద్వారా మళ్లీ రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్ట్‌కు పవన్ బయలుదేరి వెళ్తారు.



నాలుగు నెలల జీతాలు ఇవ్వాలని ఇంచార్జ్ ఈవో శశికళను కోరుతున్న పరిశుద్ధ కార్మికులు

## నాలుగు నెలల పెండింగ్ వేతనాలు ఇప్పించండి

### ఇంచార్జ్ ఈవో శశికళను కలిసిన పారిశుద్ధ్య కార్మికులు ..

**యాడికి, నవంబర్ 23 :**
తమకు నాలుగు నెలల పెండింగ్ వేతనాలు ఇప్పించాలని యాడికి మేజర్ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఇంచార్జ్ ఈవో శశికళను కోరారు. నాలుగు నెలల వేతనాలు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని వారు తెలిపారు. మూడు నెలలు పూర్తి అయ్యి నాలుగో నెల జరుగుతోందని, మూడు నెలల నుండి జీతం అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పంచాయతీలో 34 మంది ఒప్పంద కార్మికులుగా పారిశుద్ధ్యం, వాటర్మెన్లు, ఎలక్ట్రీషియన్ విభాగాల్లో పనిచేస్తున్నాన్నారు. వీరికి ప్రతి నెల వేతనాల కింద రూ. 3.57లక్షలు అందించాలి. ప్రస్తుతం నిత్యావసర ధరలతో పెరగడంతో కిరాణా షాపుల్లో అప్పు కూడా ఇవ్వడం లేదు. అష్టకష్టాల నడుమ కార్మికులు జీవనాన్ని నెట్టుకొస్తున్నారు. వచ్చేనెల క్రిస్మస్ పండగ సమీపిస్తుండటంతో మరింత ఆందోళనకు గురవుతున్నారు. నెలనెలా వేతనం అందడం లేదని, పని చేసినా ఎదురు చూడాల్సిన అగత్యం ఏర్పడిందన్నారు. తమ ఇబ్బందులను గమనించి డిసెంబర్ నెలలోగా నాలుగు నెలల జీతాలు ఒకేసారి ఇప్పించాలని కోరారు. వేతనాలు అందితే క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండగలు కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకుంటామని అనానరు. అధికారుల స్పందించి ఒకేసారి నాలుగు నెలల జీతం ఇవ్వాలని కోరారు.

## 24 నుంచి రైతన్న మీకోసం కార్యక్రమం

### వ్యవసాయ కుటుంబాలకు పంచసూత్రాలపై అవగాహన.. వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా..



**యాడికి, నవంబర్ 23 :**
యాడికి మండలంలోని రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ రైతు కుటుంబాలకు పంచ సూత్రాలపై ఈనెల 24 నుండి 29 వరకు అన్ని రైతన్న మీ కోసం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 24 నుంచి 29 వ తేదీ వరకు ప్రతి రైతు ఇంటి వద్దకు వెళి కలుస్తామన్నారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని స్థానిక అభ్యుదయ రైతులతో కలిసి ప్రతిరోజు 90 వ్యవసాయ కుటుంబాలకు లాభసాటి వ్యవసాయానికి అనుసరించే పంచ సూత్రాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నీటి సంరక్షణ, అగ్రి టెక్పై అవగాహన, ప్రకృతి సేద్యానికి ప్రభుత్వం నుంచి అందించే ప్రోత్సాహం, పురుగు మందులు అధికంగా వాడడం వలన కలిగే నష్టాలను రైతులకు వివరిస్తున్నట్లు తెలిపారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు విదేశాల్లో ఉండే డిమాండు పట్ల అవగాహన కల్పించడం జరుగుతుంది. రైతన్నా- మీకోసంలో భాగంగా రైతుల కొరకు ఏపీ ఏఐఎంఎస్ యాప్ తీసుకువచ్చామన్నారు. ఇందులో రైతుల భూమి వివరాలు,పంట వివరాలు, వాతావరణం సూచనలు, వ్యవసాయ మార్కెట్ వివరాలు,అన్నదాత సుఖీభవ వివరాలు ఉంటాయన్నారు. రోజు 90 కుటుంబాల చొప్పున వారి కుటుంబ ఫోటోను యాప్లో నమోదు చేస్తామన్నారు. డిసెంబర్ మూడవ తేదీ వ్యవసాయ సిబ్బంది రైతులతో సమీక్షించి అవసరమైన ప్రణాళికలు తయారు చేస్తామన్నారు. యాడికి మండల రైతు సోదరులు అందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా తెలిపారు.

## బెళుగుప్ప టీడీపీ అధ్యక్షులుగా ఎన్. తిప్పేస్వామి




**బెళుగుప్ప నవంబర్ 23:**
తెలుగుదేశం పార్టీ బెళుగుప్ప గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎన్. తిప్పేస్వామిని ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు తిప్పయ్య తెలిపారు.ఆదివారం ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ మండలంలోని 19 పంచాయతీలు ఉండగా అన్ని గ్రామపంచాయితీలలో కూడా ఆ గ్రామాలకు చెందిన నాయకులతో కలసి కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. బెళుగుప్ప కమిటీలో అధ్యక్షులు గా యన్. తిప్పేస్వామి,ఉపాధ్యక్షులుగా ఈశ్వరప్ప, ప్రధాన కార్యదర్శిగా ధనుంజయ రెడ్డి, కోశాధికారిగా రుద్రయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులుగా రామలింగ, ఎం. రాము, జి. తిప్పయ్యలను, కార్యదర్శులు గా ఎం. ధనుంజయ, ఎన్. సురేష్ నాయక్, ఎన్.ప్రభాకర్ నాయక్ లను ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు.
మంత్రి పయ్యావుల కేశవ్ కు రుణపడి ఉంటాం
***జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్యకు కృతజ్ఞతలు..***
తనపై ఎంతో నమ్మకం ఉంచి బెళుగుప్ప గ్రామ కమిటీ టీడీపీ అధ్యక్షులుగా తనను ఎన్నుకున్నందుకు రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్కు రుణపడి ఉంటామని అలాగే జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య లకు కృతజ్ఞతలని నూతనంగా గ్రామ కమిటీ అధ్యక్షులు గా ఎన్నికైన యన్. తిప్పేస్వామి తెలిపారు.

## నియోజకవర్గం తెదేపా అధ్యక్షులు బండి కృష్ణమూర్తికి సన్మానం

### కనేకల్ బలిజ సంఘం సభ్యులు..

**కనేకల్లు సెప్టెంబర్ 23:**
రాయదుర్గం తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బండి కృష్ణమూర్తిని కనేకల్ బలిజ సంఘం సభ్యులు బలిజ సంఘం అధ్యక్షులు ముక్తం మురళి ఆధ్వర్యంలో ఆదివారం రాయదుర్గం లో నీ అతని స్వగృహంలో శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కనేకల్ బలిజ సంఘం అధ్యక్షులు ముక్తం మురళి మాట్లాడుతూ రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బలిజ సామాజిక వర్గానికి చెందిన బండి కృష్ణమూర్తిని తెలుగుదేశం ప్రభుత్వం నియమించినందుకు రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ టిడిపి అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు,మంత్రి నారా లోకేష్ మరియు రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు చొరవ తోనే ఈ బాధ్యత నాకు అప్ప చెప్పారు అన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనేకల్ బలిజ సంఘం గౌరవాధ్యక్షులు రాపా ప్రకాష్. సద్దుల పెద్ద తిప్పే స్వామి. వైస్ ప్రెసిడెంట్ బొట్టు ప్రసాద్, కోశాధికారి గుడి గుండ్ల గంగాధర,జాయింట్ సెక్రెటరీ కుమార్, మాజీ ట్రెజరర్ గోవిందరాజులు, వెంకటేశులు, గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గం టిడిపి నూతన అధ్యక్షుడు బండి కృష్ణమూర్తిని సత్కరిస్తున్న కనేకల్ మండలం బలిజ సంఘు సభ్యులు

## సత్యసాయి సేవాసమితి సేవలు అమోఘం

### ఘనంగా శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు .. డాక్టర్ శివకార్తీక్ రెడ్డి..

**పామిడి, నవంబర్ 23:**
సత్యసాయి సేవాసమితి అందిస్తున్న సేవలు అమోఘం అని ప్రభుత్వ వైద్యశాల సూపరెంటెండెంట్ డాక్టర్ శివకార్తీక్ రెడ్డి కొనియాడారు. శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలను పురస్కరించుకుని సత్యసాయి సేవాసమితి ఆదివారం పట్టణంలోని ఎర్రలక్ష్మయ్య కాంప్లెక్స్ నుండి శ్రీ సత్యసాయిబాబా చిత్ర పటాలతో నగర సంకీర్తన గావిస్తూ ప్రభుత్వ



వైద్యశాలకు వాటర్ కూలర్ అందజేస్తున్న దృశ్యం




శ్రీ సత్యసాయిబాబా శతజయంతి కేకు కట్ చేస్తున్న దృశ్యం

వైద్యశాలకు చేరుకున్నారు. సత్యసాయి సేవాసమితి సభ్యులు శివరంగయ్య వాటర్ కూలర్, కేసుయాలిటీ తెరలను వైద్యశాలకు అందజేశారు. శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకల కేకును కట్ చేసిన అనంతరం ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివాకార్తీక్ రెడ్డి, డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ఏడాదిగా ప్రతి గురువారం వైద్యసేవల కోసం వైద్యశాలకు వస్తున్న వారికి అన్నప్రసాదాన్ని అందిస్తుండటం శుభపరిణామం అంటూ శ్రీ సత్యసాయిబాబా స్ఫూర్తిగా సత్యసాయి సేవాసమితి మరన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి అద్యక్షులు విశ్వనాథ్, సభ్యులు లక్ష్మయ్య, తిరుపలయ్య, ప్రకాష్, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జిల్లా మహాసభల గోడపత్రిక విడుదల

**తాడిపత్రి, నవంబర్ 23:**
మండల పరిధిలో ఎర్రగుంటపల్లి గ్రామంలో రైతు సంఘం తాడిపత్రి మండల కమిటీ అధ్వర్యంలో ఆదివారం రైతు సంఘం 14వ జిల్లా మహాసభ గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం మండల అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి రాజారాం రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27, 28న జరుగుతున్న ఈ జిల్లా మహాసభలో అనంతపురం జిల్లాలోని రైతాంగ సమస్యలపై తీర్మానాలు ఆమోదించడంతోపాటు, నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రైతాంగ సమస్యలపై రైతు సంఘం అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిందని, ఫలితంగా అనేక రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ప్రధానంగా జిల్లాలో సాగునీటి సమస్య పరిష్కారానికి జలాగ్రహ దీక్ష 24 గంటల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. పంట నష్టపరిహారం కోసం, పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఉరవకొండ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు పాదయాత్ర నిర్వహించి, కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నాలు చేయడం జరిగిందన్నారు, 544డి రోడ్డు నిర్వాసితుల సమస్యల కోసం పోరాటం చేసి, నిర్వాసితులకు పరిహారం ఇచ్చేంతవరకు పోరాటం చేశామని తెలిపారు. నాసిరకం పత్తి విత్తనాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, ఇన్సూరెన్స్, టమోటా రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, జిల్లాలో బలవంతపు భూసేకరణ ఆపాలని పోరాటం చేయడం జరిగిందన్నారు. పండ్ల తోటల రైతులు ఎదుర్కొంటున్న చీని మార్కెట్ యార్డ్ లో ఈనామ



గోడపత్రికలు విడుదల చేస్తున్న రైతు సంఘం నేతలు

వ్యవస్థ రద్దుచేసి వేలంపాట ద్వారా అమ్మకాలు జరపాలని, సూటు విధానం ఆరికట్టాలని, అరటి, మొక్కజొన్న, మిరప రైతుల సమస్యలపై పోరాటాలు జరుపుతామన్నారు. ఈ మహాసభలో జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. రైతు సంఘం జిల్లా మహాసభల సందర్భంగా 27న గార్లదిన్నెలో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని జిల్లాలోని రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు జయశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు శిరీష, మండల కమిటీ సభ్యులు నాగార్జున, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### పామిడిలో వైభవంగా

## శ్రీఅనంత గజ గరుడ లక్ష్మీ నారాయణస్వామి కళ్యాణోత్సవం

**పామిడి, నవంబర్ 23:**
పట్టణంలోని అత్యంత పురాతన దేవాలయమైన శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీ నారాయణస్వామి దేవాలయం నందు శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీ నారాయణస్వామి శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల మార్గశిరమాస కళ్యాణోత్సవ వేడుకలను ఆదివారం రాత్రి భక్తుల గోవిందనామ స్మరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. దైవ వివాహాన్ని వేదపండితుడు విశ్వనాథశర్మ అర్చకత్వంలో పుణ్యాఃవచనం, గణపతి పూజ, మధుపర్కాలు, జిలకర బెల్లం ఉంచుట, యాగ్నోపవీత ధారణ తలంబ్రాలతో చేపట్టారు. అనంతరం స్వామి వారి పల్లకి సేవ మంగళ వాయిధ్యాల నడుమ



కళ్యాణోత్సవానికి తరలివచ్చిన భక్తాదులు



స్వాముల వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

జరిపారు. మహామంగళహారతి గావించి అన్న ప్రసాద వినియోగం చేశారు. కళ్యాణానికి తరలివచ్చిన భక్తులు పూజలు చేపడుతూ స్వాముల వారి కృపను పాత్రులయ్యారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు రద్దీతో దేవాలయం ప్రాంతం కిటకిటాలాడింది. ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సాయిప్రకాష్, పురాణ ప్రవచకులు భాస్కరరావు, తల్లం ప్రకాష్, శివకేశవ, దేవాలయాల సేవకుడు కే.నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### లోకల్ బాడీ ఎన్నికల్లో కలేకల్‌లో

## అన్ని వార్డుల్లో పోటీ చేసి విజయం సాధిస్తాం

### లోకల్ బాడీ ఎన్నికల్లో సిపిఐ కీలక పాత్ర సిపిఐ మండల కార్యదర్శి గౌస్ పీర్ ..

**కనేకల్, నవంబర్ 23 :**
రాబోవు లోకల్ బాడీ ఎన్నికలలో సిపిఐ కీలకపాత్ర పోషించి అన్ని వార్డులలో పోటీ చేసి గెలుపు సాధిస్తామని మండల పార్టీ కార్యదర్శి గౌస్ పీర్ అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆదివారం మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌస్ పీర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక లోకల్ బాడీ ఎన్నికలలో రాష్ట్ర పార్టీ ఆదేశాలు ప్రకారం కనేకల్ పట్టణంలో అన్ని వార్డులలో గెలిచే కార్యకర్తలకు బరిలో దింపుతామన్నారు. పట్టణంలో, గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, ఇంటింటికి ఉచితంగా తాగునీటి కనెక్షన్లు వంటి సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఐ తరపున పోటీ చేసే కార్యకర్తలకు గెలిపిస్తే ప్రభుత్వం మెడలు వంచైనా ప్రభుత్వం నుండి నిధులు తెప్పించుకుని పరిష్కరిస్తామన్నారు. ఒక అవకాశం కల్పించాలని గ్రామ, పట్టణ ప్రజలను కోరారు. పార్టీలు ప్రజలకు గ్రామాలలో,పట్టణాలలో ఎన్నో కార్యక్రమాలు మౌలిక సదుపాయాలు తీరుస్తామని నమ్మబలికించి ఓట్లు వేయించుకొని ప్రజలు మోసం చేస్తూ పాలకులు అభివృద్ధి చెందుతూ ప్రజల సమస్యలు గాలికి వదిలేసారని అన్నారు. ఈసారి ు ప్రతి గ్రామంలో వార్డులకు మెంబర్లుగా పార్టీ తరఫున నిలిచి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్తా ఏంటో చాటుతామన్నారు ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. ప్రజలు సైతం ఎన్నో ధఫాలుగా ఓట్లు వేసి నాయకుల చేతుల్లో మోసపోతూనే ఉన్నారని ఈ దఫా తమకు అవకాశం ఇస్తే పరిస్థితులు వేరేలా ఉంటాయని, అభివృద్ధి అద్భుతంగా చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల సహాయ కార్యదర్శి ముళ్ళ సర్మాస్ వలి, పట్టణ కార్యదర్శి బి హనుమేష్, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి దాదా పీర్, ఏపీ రైతు సంఘం కనేకల్ మండల అధ్యక్షుడు షఫీ, ఇన్సాఫ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ జిలాన్, కనేకల్ పట్టణ మైనార్టీ కార్యదర్శి నూర్ బాషా, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ మహిళ మండల కార్యదర్శి ఎస్ ఆబిదాబి, మండల అధ్యక్షురాలు పి హసీనా, కోశాధికారి లలిత తదితరులు పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న



అయ్యప్ప స్వామి ఆలయంలో మాలదారులకు భిక్ష అందిస్తున్న జీఎస్టీ రవి

## అయ్యప్ప స్వామి గుడిలో మాలదారులకు అన్నదానం

**యాడికి, నవంబర్ 23 :**
యాడికి మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి గుడిలో ఆదివారం అయ్యప్ప మాల. భవాని మాల.ఆంజనేయ స్వామి మాల దీక్ష తీసుకున్న దాదాపుగా 500 మంది స్వాములకు జీఎస్టీ రవితేజ పెళ్లిరోజు సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు విందు భోజనం అనంతరం స్వాములందరూ మీకు మీ కుటుంబానికి స్వామి వారి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటుందని ఆశీర్వదించారు ఈ కార్యక్రమానికి శేఖర్ వెంకట్ రూపేష్ పవన్ సత్యమయ్య గుణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో మహిళలకు ఒడి బియ్యం

**అనంతపురం కల్చరల్, నవంబర్ 23**
నగరంలోని హెచ్ఎల్సి కాలనీలోని కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100 వ జయంతిని పురస్కరించుకొని 150 మందికి దాతల సహకారంతో ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. దాతలు కురుబ చంద్రశేఖర్ బాబు, తోట కిషోర్ బాబు, శిరోళ్ళ రామకృష్ణకు ఆలయం సభ్యులు విజయ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.



ఒడిబియ్యం తీసుకున్న మహిళలు

## నేటి నుంచి 29 వరకు రైతన్న మీ కోసం కార్యక్రమం

### ఏవో జ్యోతి కుమార్..

**ఆత్మకూరు, నవంబర్ 23:**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీ నుంచి రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏవో జ్యోతి కుమార్ తెలిపారు . "రైతన్న- మీకోసం" కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బందితోపాటు సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు కలిసి ప్రతిరోజు 90 కుటుంబాలను కలిసి వారికి పంచ సూత్రాలను తెలియజేస్తామన్నారు . అగ్రిటెక్పె అవగాహన కలుగజేసి, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం, రసాయనిక ఎరువులు, పురుగు మందులు అధికంగా వాడటం వల్ల కలిగే నష్టాలను వివరించనున్నామన్నారు. సేంద్రీయ ఉత్పత్తులకు విదేశాల్లో ఉన్న డిమాండ్ గురించి తెలియజేసి, ఏపీ ఏఐ ఎంఎస్ అనే ఒక యాప్ను దీనికోసం పరిచయం చేస్తామన్నారు. ఈ యాప్ లో రోజు 90 కుటుంబాల చొప్పున కలిసి వారి కుటుంబ ఫోటో ను అప్లోడ్ చేస్తారు. ఈ కార్యక్రమం ఈనెల 29 వరకు జరగనుండగా డిసెంబర్ 3న రైతు సేవా కేంద్ర సిబ్బంది రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళిక తయారు చేస్తామన్నారు.



ఆశ్రమం విద్యార్థులో నిత్యసురభి ట్రస్టు చైర్పర్సన్ నిర్మల మురళి

## ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం

**అనంతపురం రూరల్, నవంబర్ 23:**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో ఎయిమ్ ఫర్ సేవా స్వామి దయానంద సరస్వతి ఆశ్రమం విద్యార్థులకు ఆదివారం ఉదయం అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యురాలు తన పిల్లలతో పాటు ఆదివారం కోవూరునగర్లో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. అలాగే ట్రస్ట్ సభ్యులు దామోదర్ గుప్తా పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నాలుగు రకాల తినుబండారాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సేవాభావం అలవర్చుకోవాలని, కోపం ఆవేశం వీటికి దూరంగా ఉంటూ వినయ విధేయతలతో జీవించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు స్వామి సత్యాత్మానంద, చక్రపాణి, దామోదర్, తదితరులు పాల్గొన్నారు



ఆశ్రమంలో అన్నదానం చేస్తున్న దృశ్యం



గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న సత్యన్న సేన సభ్యులు

## గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

### సత్యన్న సేన సభ్యులు..

**తనకల్లు, నవంబర్ 23:**
తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ "సత్యన్న సేన " సభ్యుల అధ్వర్యంలో గర్భిణులకు ఆరు రకాల పౌష్టికాహారాన్ని అందజేశారు. కరోనా సమయంలోనే కాకుండా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఇప్పటికి ఇలాంటి సేవకార్యక్రమాలు కొనసాగింపుగా వీరికి ప్రతి నెలా అమృత పౌష్టికాహారాన్ని డెలివరీ అయ్యేవరకు అందజేస్తామని సత్యన్న సేన సభ్యులు తెలిపారు. ప్రతి నెలా తమ దృష్టికి వచ్చిన నిరుపేద గర్భవతులకు నెలలు నిండేవరకు సత్యన్న సేన ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజస్తామన్నారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి ధన్యవాదాలు తెలిపారు.

## 24న రైతన్న మీ కోసం కార్యక్రమం ప్రారంభం

### మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ ..

**అమరాపురం, నవంబర్ 23:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతన్న మీ కోసం కార్యక్రమం ఈనెల 24 నుంచి 27 వరకు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ప్రతి ఇంటికి తిరిగి ముఖ్యమంత్రి సందేశం తెలిపి వ్యవసాయ రంగాన్ని ముందుకు నడపడానికి రైతులకు సలహాలు, సూచనలు అందిస్తారన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు ప్రత్యామ్నాయంగా ఉలవలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. అవసరం ఉన్న రైతులు రైతు సేవ కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ కోరారు.



## నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా మాజీ ఎంపీపీ మల్లేష్.

**అగళి, నవంబర్ 23 :**
మడకశిర నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడుగా ఇరిగేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మల్లేష్ ను నియామకం చేపట్టినట్లు మడకశిర ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన మల్లేష్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఎన్నికకు సహకరించిన మండల నాయకులకు ధన్యవాదములు తెలిపారు.అదేవిధంగా మాపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా నూతన నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లేష్ కు మండల టిడిపి నాయకులు జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పే స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శిల్పా కెంచుయాదవ్, ఎం ఆర్ శివరాములు, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ యాదవ్, మండల క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షుడు కేవన్ రమేష్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ తదితర నాయకులు కార్యకర్తలు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.



## నేడు హెచ్ .టి.హాళ్లిలో కోటి సంతకాల సేకరణ

### మండల జడ్పీటీసీ అనంతరాజు ..
### మండల కన్వీనర్ నరసింహారెడ్డి ..





**రోళ్ల, నవంబర్ 23 :**
ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సోమవారం రోళ్ళ మండలంలోని మల్లినమడుగు గ్రామపంచాయతీతోపాటు హెచ్ .టి.హళ్లి గ్రామంలో గడపగడపకు వెళ్లి కోటీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు జడ్పీటీసీ అనంతరాజు, మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి తెలిపారు.పార్టీ అధ్యకులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, చేపట్టే ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప,రోళ్ళ మండల ఎంపిటిసిలు, గ్రామ సర్పంచ్లు, నూతనంగా ఎన్నుకోబడిన గ్రామపంచాయతీ అధ్యక్షులు, అనుబంధ కమిటీ విభాగాల అధ్యక్షులు, పత్రిక విలేకరులు, సోషల్ మీడియా కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

### షిరిడీ బాబా ఆలయంలో

## ఘనంగా శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకలు

**నల్లమాడ, నవంబర్ 23:**
ల్లమాడలోని శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయంలో, శ్రీ సత్య సాయి శత జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పెద్దలు పుప్పాల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మికతను పెంపొందించిన భగవానుడు శ్రీ సత్య సాయి అన్నారు. ఆయన శత జయంతి వేడుకలు నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం కేకును కట్ చేసి శ్రీ సత్య సాయి శతజయంతి వేడుకల సంబరాలను నిర్వహించారు. అనంతరం ఆలయంలో భజనలు కీర్తనలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ శిరిడి సాయి మందిరంలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపాలయ్య, లక్ష్మీనారాయణ గుప్త, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, రామకృష్ణ, కోట్ల మంజూ రెడ్డి, నితీష్ కుమార్, డి కేశవ, ఆంజనేయులు ఎం శంకర, పూల రామయ్య, బాబా భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



సత్యసాయి బాబా జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



# సత్యసాయి సేవలు అమోఘం

### మంచి నీటి కొరత తీర్చిన సత్య సాయి బాబా

**బత్తలపల్లి, నవంబర్ 23:**
భగవాన్ శ్రీసత్యసాయి బాబా ట్రస్టు ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు అమోఘమని పలువురు భక్తులు కొనియాడారు. శ్రీ సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకుని మండలంలోని సత్యసాయి వాటర్ ట్యాంకుల వద్ద బాబా చిత్రపటాలకు ప్రజలు పూజలు నిర్వహించారు. ఆదివారం మండలంలోని 40 గ్రామాలలో సత్యసాయి మంచినీటి కొళాయిల వద్ద మహిళలు పూజలుచేసి, నారికేళాలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ జిల్లాలో మంచినీటి కొరత కేవలం సత్యసాయి మంచినీటి పథకాల ద్వారానే తీరుతోందన్నారు. నీటి సమస్యను కేవలం సత్యసాయి బాబా తీరుస్తున్నారని, కనబడిన దేవుడు సత్యసాయి బాబా అని కొనియాడారు. మాల్యవంతంలోని భగవాన్ సత్యసాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండలంలోని బత్తలపల్లి, మాల్యవంతం, అప్పరాచెరువు సమీపంలోని సత్యసాయి నీటి పంపుల వద్ద కార్మికులు బాబా చిత్రపటానికి పూజలు నిర్వహించి వేడుకలను జరుపుకున్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రమైన బత్తలపల్లిలోని పురవీధులలో కార్మికులు ఆధ్వర్యంలో బాజా చిత్రపటానికి వేదండితులు మంజునాథశర్మచే ప్రత్యేక పూజలు నిర్వహించి, చిత్రపటాన్ని భక్తులు ఊరేగింపు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని కార్మికులు నిర్వహించారు. బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో ప్రయాణీకులకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమాలలో మండలంలోని సూపర్ వైజర్లు, కార్మికులు, భక్తులు పాల్గొన్నారు.



బత్తలపల్లిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్రపటం ముందు కేక్ కట్ చేస్తున్న సత్యసాయి కార్మికులు

## ఘనంగా శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు

**ముదిగుబ్బ, నవంబర్ 23:**
శ్రీ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా ముదిగుబ్బ మండలవ్యాప్తంగా ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. చిన్నా%-%పెద్దా తేడా లేకుండా గ్రామాలన్నీ భక్తి పరవశంతో కళకళలాడాయి. మండల కేంద్రంలోని శ్రీ గణేశ హరిహర ఆలయంలో నిర్వహించిన సత్యసాయి భజన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సాయి మహిమలను స్మరిస్తూ ఘనంగా భజనలు, భక్తి గీతాలు ఆలపించారు. ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గాండ్లవారిపల్లి గ్రామంలో సాయిబాబా చిత్రపటానికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేసి, అలంకరించిన పల్లకిని ఊరేగిస్తూ గ్రామ వీధులన్నీ భక్తి గీతాలతో మారుమోగాయి. ముదిగుబ్బ, మొలకవేమల, సంకేపల్లి, మర్తాడు, దొరిగల్లు, మల్లేపల్లి, యనుములవారి పల్లి, ఎస్. బ్రాహ్మణపల్లి గ్రామాల్లో సాయిబాబా చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి సామూహిక భజన, హారతుల కార్యక్రమాలు చేపట్టారు.
కొన్ని గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి వచ్చిన భక్తులందరికీ ప్రసాదం అందించడం విశేషం. మండలంలోని 25 పంచాయతీల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పుట్టపర్తి చేరి సాయి సమాధిని దర్శించుకోవడం ద్వారా శతజయంతి వేడుకలకు మరింత మహత్తు చేకూరింది.
వేడుకల్లో వాసు మెడికల్స్ ప్రతినిధులు, బండి మల్లికార్జున, ఆర్యవైశ్య సంఘం నాయకులు కృష్ణం మహేష్ కుమార్, జె.సూర్యనారాయణ, రాధా, వసుంధర, కొత్త శ్రీనివాసులు, గుత్తా సురేంద్రనాయుడు, మదాసు గంగాద్రి, శేఖర్, వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు. భక్తి, సేవ, సానుభూతి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటిన సత్యసాయి బాబా 100వ జయంతి సందర్భంగా ముదిగుబ్బ మండలం అంతా సాయిమయం కావడం స్థానిక ప్రజలను ఉత్సాహభరితులుగా మార్చింది.



శ్రీ సత్య సాయి బాబా భజన మందిరం



సత్యసాయి మందిరంలో భజన చేస్తున్న భక్తులు. పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్‌కు ఘన సన్మానం

**అమరాపురం, నవంబర్ 23:**
మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం బీసీ సెల్ అధ్యక్షుడిగా మారుతీ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు నియమించినట్లు టిటిడి పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఎంపీ పార్థసారథి తనను నియమించినట్లు మడకశిర నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పే స్వామి, ఉపాధ్యక్షుడు హనుమంతు, మడకశిర నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు పివన్ మారుతి ప్రసాద్‌కు పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు మారుతి ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మారుతి ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు



నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్‌కు సన్మానం చేస్తున్న అమరాపురం డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి



నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్‌కు సన్మానం చేస్తున్న మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు సన్మానం చేస్తున్న దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు

## ఘనంగా భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

**తలుపుల, నవంబర్ 23:**
భగవాన్ సత్యసాయిబాబా 100 వ జయంతి ఉత్సవాలను ప్రశ్నించుకొని మండల కేంద్రమైన తలుపుల లోని నాలుగు రోడ్ల కూడలిలో భగవాన్ చిత్రపటాన్ని ఉంచి ఆయన జయంతి వేడుకలను స్థానికులు నిరాడంబరంగా జరుపుకున్నారు. ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుక ఈ జయంతి వేడుకలను మొదట కేక్ కట్ చేసి స్థానికులకు పంచిపెట్టారు. భగవాన్ సత్యసాయిబాబా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలను ముఖ్యంగా అనంతరం ఉమ్మడి అనంతరం జిల్లా వాసులను ఆదుకున్నారన్నారు . ప్రపంచ వ్యాప్తంగా సాయి బోధనలతో ప్రజలు శాంతి అహింస మార్గంలో పయనిస్తున్నారన్నారు. ఎద్దుల రాముడు మాట్లాడుతూ వైద్యం ఆరోగ్యం విద్య రంగాలతో పాటు ప్రజల దాహార్తి తీర్చాడని కొనియాడారు. సాక్షాత్ భగవాన్ స్వరూపుడైన సత్యసాయి బాబా అనంతపురం జిల్లాలో పుట్టడం మనం చేసుకున్న పుణ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శరన్ తో పాటు స్థానికులు పాల్గొన్నారు.



సత్యసాయి బాబా జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## కష్టపడి పనిచేసినందుకే పార్టీ పదవులు

**అమరాపురం,, నవంబర్ 23.**
తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడినందుకే తమ అందరిని గుర్తించి మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం నుంచి తమదేపల్లి గ్రామం తెలుగు యువత కార్యదర్శిగా హనుమంతరాయ, టి. ఎన్. టి. యు. సి. అఫీషియల్ ఫోకస్ పర్సన్స్ నాగభూషణ్. వలస గ్రామం బీసీ. సెల్. ఆర్గనైజర్ కార్యదర్శిగా రామ్మూర్తి , తెలుగు యువత ఆర్గనైజర్ కార్యదర్శి విజయ్ కుమార్ , మహిళా విభాగం అఫీషియల్ ఫోకస్ పర్సన్స్‌గా అరుణ, వీరప సముద్రం గ్రామం టి. ఎన్. టి. యు. సి. ఆర్గనైజర్ కార్యదర్శిగా మంజునాథ్, వలస గ్రామం రైతు ఉపాధ్యక్షులుగా రుద్రప్ప, వలస గ్రామం దివ్యాంగుల ఆర్గనైజర్ కార్యదర్శిగా యంజరప్ప, వి.అగ్రహారం గ్రామం ఎస్సీ సెల్ కార్యదర్శిగా ధనుంజయ, అమరాపురం గ్రామం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా చెన్నప్ప, ఎస్టీ సెల్ కార్యదర్శిగా నాగప్ప, తెలుగు యువత ఉపాధ్యక్షులుగా కాంతా రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఇదాయతుల్లా, మైనార్టీ సెల్ ఆర్గనైజర్ కార్యదర్శిగా మైనుల్ సాబ్ , ఆఫిసియల్ ఫోకస్ పర్సన్ గా దాదా పీర్, కార్యదర్శిగా సికిందర్, మహిళ విభాగం ఆర్గనైజర్ కార్యదర్శిగా లక్ష్మమ్మ, కల్చర్ సెల్ విభాగం కల్చర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి లోహిత్ కుమార్, ట్రేడర్ సెల్ విభాగం ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ గుప్తా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా . వాదిరాజు. మద్దనకుంట గ్రామం ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ డైరెక్టర్ గా శకునప్ప,, హల్కూర్ గ్రామం టి.ఎన్.ఎఫ్. విభాగం కార్యదర్శిగా రఘు, చిట్టనడు కు గ్రామం, టి. ఎన్. టి. యు. సి. ఉపాధ్యక్షులుగా మహలింగప్ప. ఆలదపల్లి గ్రామం బీసీ. సెల్. కార్యదర్శిగా పాండురంగప్ప, ఆరోనపల్లి గ్రామం ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులుగా జగన్నాథ్ నాయక్, ఆలద పల్లి గ్రామం కల్చరల్ సెల్ కార్యదర్శిగా ఈరన్న, బసవనపల్లి గ్రామం డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులుగా బసవరాజు, శివరం గ్రామం మహిళ సెల్ విభాగం కార్యదర్శిగా కాంతమ్మ, శివరాం గ్రామం కల్చరల్ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాము, దివ్యాంగుల సెల్ విభాగం ఉపాధ్యక్షులుగా శివకుమార్, హేమావతి గ్రామం డాక్టర్ సెల్ విభాగం అఫీషియల్ ఫోకస్ పర్సన్స్ గా గోవిందరాజులు, గునేపల్లి గ్రామం, తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆనంద గౌడ్, కే%శీ%కర గ్రామం డాక్టర్ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శివన్న నిద్ర గట్ట గ్రామం బి.సి. సెల్ భాగం అఫీషియల్ ఫోకస్ పర్సన్స్ గా హనుమంతరాయ, రైతు విభాగం ఉపాధ్యక్షులుగా హనుమంతరాయను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పదవి రావడానికి కృషి చేసినట్లు తెలిపారు. స్థానిక నాయకులతో కలిసి పార్టీ అభివృద్ధికి పాటుపడతామన్నారు.



అమరాపురం ట్రేడర్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా అమరాపురం ఆర్గనైజర్ కార్యదర్శి వాదిరాజు,



అమరాపురం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, వలస బీసీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రామమూర్తి.



వి. అగ్రహారం ఎస్సీ సెల్ కార్యదర్శి ధనుంజయ మైనార్టీ సెల్ కార్యదర్శి సికిందర్

## పుచ్చకాయ పాదులు ధ్వంసం

### రూ. 25 వేలు నష్టం.. రైతు ఆవేదన..

**అగళి, నవంబర్ 23 :**
గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో రైతు పొలంలో పండిస్తున్న ఏడు వరసలు పుచ్చకాయల(కల్లంగడి) పాదులను ధ్వంసం చేసిన సంఘటన ఇది. రైతుకు 25 వేల రూపాయల నష్టం వాటిల్లింది. వివరాలు ఇలా ఉన్నారు. మండల పరిధిలోని కురసాంగనపల్లి గ్రామానికి చెందిన హనుమంతరాయప్ప కుమారుడు జుంజన్న రెండు నెలలుగా బోరు బావి కింద ఉన్న రెండెకరాల పొలంలో పుచ్చకాయ (కల్లంగడి) పంట పెట్టాడు. కష్టాలకోర్చి కంటికి రెప్పలా కాపాడుకుంటూ పోషిస్తున్నాడు. శనివారం రాత్రి ఏడున్నర గంటల వరకు అక్కడే ఉండి ఇంటికి వెళ్లిన తర్వాత రాత్రి 9 గంటల ప్రాంతంలో గుర్తుతెలియని దుండగులు ఏడు వరసలు పుచ్చకాయ చెట్లను ధ్వంసం చేశారు. దీంతో 25 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘాతుకానికి పాల్పడిన ఆకతాయి దుండగులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు రైతు జుంజన్న తెలిపారు.



దుండగులు ధ్వసం వేసిన పుచ్చకాయ పాదులను చూపిస్తున్న రైతు జుంజన్న



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి వరప్రసాద్

# నేటి నుంచి రైతన్న మీ కోసం కార్యక్రమం

## వ్యవసాయ అధికారి వరప్రసాద్ ..

**కోసిగి, నవంబర్ 23 :**

ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో వ్యవసాయ , అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని సోమవారం నుండి వారం రోజులపాటు నిర్వహించనున్నట్లు కోసిగి వ్యవసాయ అధికారి వరప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం నాడు సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రప్రసాద్ మాట్లాడుతూ నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలు పండించటం, వ్యవసాయంలో టెక్నాలజీని ఉపయోగించటం, ఫుడ్ ప్రాసెసింగ్ , పాడి పరిశ్రమ, చేపల పెంపకం, పట్టు పరిశ్రమ, బిందు సేద్యం , ఉద్యాన పంటల వైపు ప్రోత్సహించడం, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం గురించి తెలియజేశారు. ప్రభుత్వం నుంచి రైతులకు అందుతున్న పథకాలపై అవగాహన కల్పించేందుకు వారం రోజుల పాటు వ్యవసాయ మరియు అనుబంధ శాఖ సిబ్బంది అందరూ గ్రామాలలో పర్యటించి ప్రతి వ్యవసాయ కుటుంబాన్ని దర్శించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. డిసెంబర్ 3వ తారీఖున ప్రతి రైతు సేవ కేంద్రంలో వారం రోజుల పాటు రైతులతో చర్చించిన అంశాలను దృష్టిలో పెట్టుకుని రాబోవు ఐదు సంవత్సరాల కొరకు వ్యవసాయ ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయ మరియు కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ సిబ్బందికి శిక్షణ లో సూచించారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్నఈ కార్యక్రమాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకుని

# మున్సిపల్ కార్మికుల కుటుంబాల వినూత్న నిరసన

**ఎమ్మిగనూరు, నవంబర్ 23 :**

మున్సిపల్ కమిషనర్ తీరును నిరసిస్తూ ఎమ్మిగనూరులో మున్సిపల్ కార్మికుల కుటుంబాలు వినూత్న నిరసన తెలిపాయి. మున్సిపల్ కార్మికులు బతికున్నప్పుడు పని భారంతో వేధించడం, మరణించిన తర్వాత కార్మిక కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వకుండా రోడ్డుపాలు చేయడం విచారకరమన్నారు. 7 వ రోజు నిరాహార దీక్షల సందర్భంగా చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులు వినూత్నంగా కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. దీక్ష శిబిరంలో ఏఐటియుసి, ఐఎఫ్‌టియు నేతలు పాల్గొన్నారు.





కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికుల కుటుంబాలు



కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికుల కుటుంబాలు

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ..

**ఆదోని, నవంబర్ 23:**

ఏటీఎం డిపాజిట్ మిషన్, ఫోన్ పే, యూపీఐ ద్వారా కొంతమంది నేరగాళ్లు అక్రమ లావాదేవీలు చేయిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు తెలియని వ్యక్తులను ఉపయోగించి ఏటీఎంలో డబ్బు జమ చేయండి, ఈ నంబర్‌కు ఫోన్ పే, యూపీఐ ద్వారా పంపండి, కమిషన్ ఇస్తాం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. తెలియని వ్యక్తుల డబ్బులు ఏటీఎంలో డిపాజిట్ చేయవద్దన్నారు. తెలియని వ్యక్తుల కోసం ఫోన్ పే, గూగుల్ పే, యూపీఐ ద్వారా డబ్బు పంపవద్దన్నారు. ఇవి మనీ లాండరింగ్, సైబర్ నేరాలకు సంబంధించిన అక్రమ చర్యలు అన్నారు. ఎలాంటి అనుమానాస్పద లావాదేవీలు గమనించినా వెంటనే 1930 సైబర్ క్రైమ్, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్

# కూటమి ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు

**ఎమ్మిగనూరు, నవంబర్ 23 :**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని పట్టణ టిడిపి అధ్యక్షుడు మాచాని మహేష్, ఉప అధ్యక్షుడు దామ నరసింహ్మలు, 21వ వార్డు కమిటీ అధ్యక్షులు మాచాని శివశంకర్, ఉసేన్ సాహెబ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు 21 వ వార్డు కమిటీ సమావేశాన్ని నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ అధ్యక్షుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, వార్డుల అభివృద్ధికి ధ్యేయంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ముందుకుపోతున్నారని తెలిపారు. ప్రతివాడను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న టిడిపి నేతలు



ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

# గద్వాల సోమన్న సాగర తీరం పుస్తకావిష్కరణ

**పెద్దకడబూరు, నవంబర్ 23 :**

నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహితీవేత్త, బాలబంధు గద్వాల సోమన్న విరచిత 83వ పుస్తకం "సాగర తీరం" - పుస్తకావిష్కరణ హైదరాబాద్ లోని శారదా కల్చరల్ లైవ్ స్టూడియో హాల్ నందు ఘనంగా జరిగింది. సంగీత, సాహిత్య, సాంస్కృతిక సమన్వయ సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏపిజె అబ్దుల్ కలాం, అందెశ్రీ, దాశరథి, నెహ్రూ, సత్య సాయిబాబా సంస్మరణ సభలో జాతీయ కవి సమ్మేళనం పురస్కరించుకొని ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డా. నాళేశ్వరం శంకరం, ఆధ్యాత్మిక రచయిత డా. దుర్గాప్రసాద్, కళాపోషకులు ఏఎల్ కృష్ణారెడ్డి, డా. విడి రాజగోపాల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం కవి గద్వాల సోమన్నను సన్మానించారు.



కవి గద్వాల సోమన్నను సన్మానిస్తున్న ప్రముఖులు



సాగర తీరం పుస్తకావిష్కరణ గావిస్తున్న దృశ్యం

# రౌడీషీటర్లు తస్మాత్ జాగ్రత

## రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్
## కోసిగి సిఐ మంజునాథ్..
## ఎస్సై రమేష్ రెడ్డి..

**కోసిగి, నవంబర్ 23 :**

కోసిగి మండల పరిధిలోని రౌడీషీటర్లు జాగ్రత్తగా ఉండాలని కోసిగి సిఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం నాడు కోసిగి పోలీస్ స్టేషన్ వద్ద కోసిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రౌడిసీటర్ల కు సామాజిక శాంతి భద్రతల ప్రాముఖ్యతను వివరించి, గ్రామాల్లో కలహాలు, విభేదాలు, గొడవలు లేదా ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏవైనా అవాంఛనీయ సంఘటనల్లో పాల్గొనకూడదని స్పష్టంగా సూచించడం జరిగింది. కౌన్సెలింగ్ సందర్భంగా చట్టపరమైన బాధ్యతలను వారికి వివరించి, భవిష్యత్తులో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు.. సమాజ శాంతి-భద్రతలను భంగపరచే చర్యలు చేపట్టినా, ప్రేరేపించినా, గుంపుల గొడవల్లో పాల్గొన్నా లేదా ప్రజలలో భయాందోళనలు కలిగించే చర్యలకు పాల్పడినా, వారిపై తప్పనిసరిగా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వ్యక్తి సమాజంలో బాధ్యతాయుతంగా, చట్టపరంగా, శాంతియుతంగా జీవించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం కృషి చేస్తుందని అన్నారు.



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సిఐ మంజునాథ్ ఎస్సై రమేష్ రెడ్డి

# ఘనంగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ 11వ ఆవిర్భావ వేడుకలు

**ఎమ్మిగనూరు, నవంబర్ 23 :**

నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పోగు శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలిగిరి రవి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు మండలంలోని న్యూ ఎస్సీ కాలనీలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ 11 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ, డివిజన్ అధ్యక్షులు సమాల చార్లెస్, ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు పుట్టపాశం మారెప్ప పాల్గొన్నారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కం ఫోటోకు పూలమాల వేసి పూలతో నివాళులర్పించారు. అనంతరం నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ పతాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ ప్రసంగిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి మరియు జాతికి ఆయన చేసిన మేలు గురించి తెలియజేశారు. అణగారిన వర్గాలు, తన జాతి కోసం ి ఒక రక్షణ కవచంలా రాజ్యాంగాన్ని రచించారన్నారు. కేవలం తన జాతి వారి కోసమే కాక యావత్ భారతదేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, వాక్ స్వాతంత్రం, ఆడవారికి ఆస్తి హక్కు, సమానత్వపు హక్కు, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి తమను పాలించే నాయకులను ఎన్నుకునే ఓటు హక్కు, ఇంకా ఎన్నో ఎన్నెన్నో కల్పించారన్నారు. దేశంలోని ప్రజలందరి కోసం ఆయన నిద్ర లేని రాత్రులు గడిపారన్నారు. భారతదేశానికి వెలుగును పంచిన గొప్ప విద్యావేత్త సంఘసంస్కర్త అని, ఆయన ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు అని కొనియాడారు. మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ మాట్లాడుతూ పరిశపోగు శ్రీనివాస్ నాయకత్వంలో దళితుల కోసం పోరాడుతున్నామన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తరపున ముందుండి పోరాడుతామని ఆమె తెలియజేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షుడు పుట్టపాశం మారెప్ప మాట్లాడుతూ దళిత జాతికి ఏ సమస్య వచ్చిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వారి పక్షాన నిలబడుతుందని, వారికి న్యాయం చేసి చివరిదాకా వారికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కలుగొట్ల యేసు రాజు, మండల అధ్యక్షుడు గుడికల్ యోబు, గోనెగండ్ల మండల అధ్యక్షుడు దుగ్గెన్న, నందవరం మండల నాయకులు నాగన్న, మరియు చిన్న,కూలూరు నాయకులు భాస్కర్,సుమాల రమేష్, సుమాల సురేష్, ఎమ్మిగనూరు నాయకులు డేవిడ్, కె పాల్ తదితరులు పాల్గొన్నారు.



మిఠాయిలు పంచుకుంటున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు



కేక్ కోస్తున్న నాయకులు. జెండా ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

# బల్లెకల్, ధనాపురంలో కార్తీక శోభ

## భక్తిశ్రద్ధలతో పూజలు ..

**ఆదోని నవంబర్ 23 :**

ఆదోని మండలంలోని బల్లెకల్లు గ్రామంలో వెలసిన తిమ్మప్ప స్వామి కార్తీక మాస ఉత్సవాలు గ్రామ ప్రజలు కన్నుల పండుగగా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ప్రసాదాలను ఊరేగింపుగా తీసుకొని రావడం జరిగింది. చాలామంది భక్తులు దేవాలయం ప్రాంగణంలోకి వచ్చి అక్కడే ప్రసాదాలను వండుకుని స్వామి వారికి సమర్పించారు తమ ముడుపులను చెల్లించుకున్నారు. స్వామివారి రథోత్సవానికి కూడా నిర్వహించారు. ధనాపురం గ్రామంలో వెలసిన ఆంజనేయ స్వామికి కార్తీక పండుగ రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక పూజలు చేశారు. భక్తులు స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి ముడుపులు చెల్లించుకొని అభిషేకాలు, నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం నాయకులు ఉమాపతి నాయుడు, కిష్టమ్మ, జనసేన నాయకులు మల్లప్ప తదితరులు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు.



ధనాపురం ఆంజనేయ స్వామిని అలంకరించిన దృశ్యం



తిమ్మప్ప స్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



బల్లెకల్ తిమ్మప్ప స్వామినే దర్శించుకుంటున్న టిడిపి నాయకులు ఉమాపతి నాయుడు . ధనాపురం ఆంజనేయ స్వామిని దర్శించుకుంటున్న జనసేన నేత మల్లప్ప .
బల్లెకల్ గ్రామంలో తిమ్మప్ప తాత దర్శనం కోసం తరలివచ్చిన భక్తులు



శ్రీ కనకదాసు ఉత్సవ వేడుకల ప్రచారం చేస్తున్న దృశ్యం

# నేడు శ్రీ కనకదాసు జయంతి ఉత్సవ వేడుకలు

**అమరాపురం, , నవంబర్ 23:**

అమరాపురం పట్టణంలో కురుబ వీధిలో కురుబ కులస్తుల ఆధ్వర్యంలో సోమవారం శ్రీశ్రీశ్రీ కనకదాసు 538 వ జయంతి ఉత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు శ్రీ కనకదాసు యువక సంఘం నాయకులు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు పూజా కార్యక్రమాలు, ధోని సేవ, హారతి ఉత్సవం, మహా మంగళహారతి మరియు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ఈ ఉత్సవానికి హిందూపురం ఎంపీ పార్థసారథి , మంత్రి ఎస్. సవిత, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి , మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, సర్పంచ్ వాగేష్ లు పాల్గొంటారని వారు తెలిపారు. కావున కురుబ కులస్తులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన పాడి ఆవు

# విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి

## అధికారుల నిర్లక్ష్యంపై రైతు కుటుంబం ఆవేదన

**ముదిగుబ్బ, నవంబర్ 23:**

ముదిగుబ్బ మండలం కొడవండ్లపల్లి గ్రామంలో విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పాడి ఆవు మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి రైతు కుల్లాయప్పకు చెందిన పాడి ఆవును అతని భార్య పద్మావతమ్మ మేపడానికి గ్రామ సమీపమునకు తీసుకెళ్లింది. అయితే చిత్రావతి బ్రిడ్జ్ నిర్మాణ పనుల కోసం స్థానిక ట్రాన్స్కో ఉద్యోగి నాగరాజు 4 నెలల క్రితం అక్రమంగా విద్యుత్ కనెక్షన్ ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు. బ్రిడ్జి పనులు పూర్తయ్యాక గుత్తేదారు వెళ్లిపోయినా, అక్కడి విద్యుత్ వైర్లు అలాగే విడిచిపెట్టబడి ఉండటం ప్రమాదానికి కారణమైంది. ఈ నేపథ్యంలో ఆవు మేపుతున్న సమయంలో నిర్లక్ష్యంగా వదిలేయబడిన విద్యుత్ వైర్లను తాకడంతో పాడి ఆవు క్షణాల్లోనే కుప్పకూలింది. ఘటనను గమనించిన పద్మావతమ్మ ఆవును రక్షించడానికి ప్రయత్నించే క్రమంలో తాను కూడా విద్యుత్ షాక్‌కు గురై గాయపడింది. స్థానికులు వెంటనే స్పందించి ఆమెను ఆసుపత్రికి తరలించారు.

పాడి ఆవు మృతి కారణంగా తమ కుటుంబానికి రూ. 1.10 లక్షల మేర ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు, బ్రిడ్జి నిర్మాణ గుత్తేదారు నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపిస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులను సంప్రదించి అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

విషయం తెలుసుకున్న క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ బాధిత రైతు కుల్లాయప్పను పరామర్శించారు. మొత్తం ఘటనను పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లి, రైతు కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గ్రామస్తులు ఇటువంటి నిర్లక్ష్య పరిస్థితులు మరల జరగకుండా సంబంధిత శాఖ అధికారులు విద్యుత్ సదుపాయాలను సురక్షితంగా నిర్వహించాలని కోరుతున్నారు.


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న నాయకులు

## శుభకార్యాల్లో పాల్గొన్న నాయకులు

**బద్వేల్, నవంబర్ 23:**
బద్వేల్ పట్టణం తెలుగు గంగ కాలనీకి చెందిన వేమిరెడ్డి లక్ష్మీదేవి ఓబుల్ రెడ్డి గార్ల ఏకైక పుత్రిక రమ్య రెడ్డి అశోక్ రెడ్డి, అలాగే బద్వేల్ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన గంగ సాని తులసమ్మ కీర్తిశేషులు మాజీ ఎంపీటీసీ సుదర్శన్ రెడ్డి గార్ల ఏకైక పుత్రుడు శ్రీకాంత్ రెడ్డి, అలాగే బుద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీకి చెందిన దుంపల సుబ్బరత్నమ్మ నాగ మల్లారెడ్డి గార్ల కనిష్ట పుత్రిక సునందారెడ్డి తరుణ్ రెడ్డి ల నియోజకవర్గంలోని పలు వివాహ మహోత్సవ వేడుకలకు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, గోపవరం జడ్పిటిసి జయరామిరెడ్డి లుహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. వారి వెంట అట్లూరు మండలం క్రియాశీల నాయకులు రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి, గోడి రమణారెడ్డి, గంగసాని శేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, డి ఇ గోపాల్ రెడ్డి, జయరాం రెడ్డి,మాజీ సర్పంచ్ రామాంజనేయులు యాదవ్ , మహేష్ యాదవ్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


విశేష అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు

## ప్రసన్న చౌడేశ్వరి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ

**రామకుప్పం, నవంబర్ 23:**
స్థానిక మిట్టపల్లి గ్రామం వద్ద ప్రసన్న చౌడేశ్వరి అమ్మవారి మూల విరాట్ విగ్రహ ప్రతిష్టాపన అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం తెల్లవారుజామున శాస్త్రోక్తంగా కుంభాభిషేకం, వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ విగ్రహ ప్రతిష్ట మహా మంగళహారతి చేశారు. మధ్యాహ్నం హరికథ కాలక్షేపం చేపట్టారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తాదులు విశేషంగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తాదులకు అన్నదాన వసతి ఏర్పాటు చేశారు.

## మడకశిర నియోజకవర్గం 17 అనుబంధ కమిటీలు పూర్తి

*జాబితా విడుదల*
*మండలంలో 25 మందికి దక్కిన పార్టీ పదవులు..*

**రోళ్ల, నవంబర్ 23 :**
ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గ 17 అనుబంధ కమిటీలు పూర్తి జాబితాను విడుదల చేశారు. మడకశిర నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా అవినకుంట మారన్న, ప్రధాన కార్యదర్శి గా వన్నారనపల్లి ఎం. ఎన్ రంగనాథ్, ఆఫీసియల్ స్పోక్స్ పర్సన్ గా కొత్తపాళ్యం శీనప్ప, సోషల్ మీడియా కో ఆర్డినేషన్ గా హనుమంతనపల్లి జగన్నాథ్, మడకశిర నియోజకవర్గ ఎస్ సి సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ గా పాండురంగప్ప, సోషల్ మీడియా కో ఆర్డినేషన్ గా కాకి మూర్తి, మడకశిర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా అగ్రహారం మంజుల,ఆర్గనైజషన్ సెక్రటరీ గా పుష్పలత, మడకశిర నియోజకవర్గ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ గా ధర్మనాయక్, సెక్రటరీ గా శ్యామరాజ్,మడకశిర నియోజకవర్గ టి ఎన్ ఎస్ ఎఫ్ ఉపాధ్యక్షులుగా శంకరా, ఆర్గనైజషన్ సెక్రటరీ గా రమేష్ యాదవ్, సెక్రటరీ గా నాగరాజు, మడకశిర నియోజకవర్గ టి ఎన్ టి యూ సి ప్రధాన కార్యదర్శిగా డొడ్డేరి ఉమేష్,ఆర్గనైజషన్ సెక్రటరీ గా రత్నగిరి క్రిష్టప్ప,మడకశిర నియోజకవర్గ కల్చరల్ సెల్ ఉపాధ్యక్షులు గా గొట్టుగురికి రియాజ్, మడకశిర నియోజకవర్గ వికలాంగుల ఆర్గనైజషన్ సెక్రటరీ గా రత్నగిరి గంగప్ప, అవినకుంట రామక్రిష్ణ,మడకశిర నియోజకవర్గ డాక్టర్ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ లుగా డాక్టర్ పుట్టస్వామి,రత్నగిరి డాక్టర్ గంగరాజు, సెక్రటరీ గా దొడ్డేరి నూరుల్లా,మడకశిర నియోజకవర్గ రైతు సంఘం ఆర్గనైజషన్ సెక్రటరీ గా మళ్ళీనమడుగు చిక్కన్న, మడకశిర నియోజకవర్గ ట్రేడర్స్ ఉపాధ్యక్షులు గా పవన్, ఆర్గనైజషన్ సెక్రటరీ గా నగేష్, ఆఫీసియల్ స్పోక్స్ పర్సన్‌గా వెంకటేశ్వర గౌడ్‌ను నియమించారు.

# జనసేన పార్టీ కార్యకర్తకు భరోసా

### ఐదు లక్షల ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ.. జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య ..

**దువ్వూరు, నవంబర్ 23 :**
మండల పరిధిలోని జిల్లెళ్ళ గ్రామానికి చెందిన దూదేకుల హుస్సేన్ బాషా కుటుంబానికి జనసేన పార్టీ తరపున ఐదు లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు మైదుకూరు నియోజక వర్గం జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు విజయవాడ లోని తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్ నందు జనసేన ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ శ్రీ నాగబాబు చేతులమీదుగా ప్రమాదవశాత్తు చనిపోయిన హుస్సేన్ బాషా కుటుంబానికి ఐదు లక్షల రూపాయల చెక్ ను అందచేశారు .దూదేకుల హుస్సేన్ బాషా జనసేన కార్యకర్తగా పార్టీ సభ్యత్వం తీసుకుని ఉన్నందున ఆయన ఆకస్మిక మరణం వల్ల జనసేన పార్టీ తరపున ఆర్థిక సాయంగా ఈ చెక్కును వారి కుటుంబానికి మంజూరు చేశారు అని తెలిపారు.
హుస్సేన్ బాషా తల్లి ఓబులమ్మ మాట్లాడుతూ తమ కుటుంబానికి జనసేన పార్టీ తరపున ఆర్థిక సాయం అందించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారి రుణం తీర్చుకోనిలేదని , పార్టీకి ఎప్పుడు మా మద్దతు ఉంటుంది అని మాకు ఈ


జనసేన కార్యకర్త కుటుంబానికి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ నాగబాబు

సహాయం రావడానికి కృషి చేసిన మైదుకూరు నియోజక వర్గం నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య కు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాతం శెట్టి నాగేంద్ర , దీటి హరిక్రిష్ణ పలువురు రాష్ట్ర నాయకులు , జనసేన మంగళగిరి పార్టీ ఆఫీస్ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

### మద్దూరు వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఏర్పాటు.. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డమాను వీర శేఖర్..

**అట్లూరు ,నవంబర్ 23:**
వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డమాను వీర శేఖర్ కోరారు. అట్లూరు క్రాస్ రోడ్డులోని మద్దూరు కాలనీలో ' వ్యవసాయ కార్మిక సంఘం బద్వేలు ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు అధ్యక్షతన మద్దూరు గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ ఏర్పాటు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా అధ్యక్షులు వడ్డమాను వీరశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు, దళితుల సమస్యలపై ప్రభుత్వం వివక్షత చూపుతుందని ఆరోపించారు. మద్దూరు గ్రామస్తులకు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రజలందరికీ జాబ్ కార్డు లో ఉన్నప్పటికీ ఇక్కడ ఉపాధి హామీ పనుల్లో చేపట్టకపోవడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముంపు వాసులైన వీరికి ప్రభుత్వం పునరావాసం పేరుతో గతంలో తాత్కాలిక నివాస గృహాలు ఏర్పాటు చేసిందని ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరి నీళ్లు కారుతూ ఉరుస్తుందని ప్రభుత్వ వెంటనే విచారించి నివాస గృహాలు రిపేరు చేయించేందుకు గృహ నిర్మాణ శాఖ వారు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఒక్కొక్క ఇంటిలో రెండు మూడు ఉమ్మడి కుటుంబాలు నివాసం ఉంటూ జీవనం గడుపుతున్నారని వీరికి వెంటనే ఇంటి స్థలాలు ప్రభుత్వం కేటాయించి


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు వడ్డమాను వీర శేఖర్

నివాస గృహాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆయన డిమాండ్ చేశారు. వీరికి ప్రభుత్వం ఇచ్చిన బంజరు భూములు కలివికొడి ఆవాసం క్రింద అటవీశాఖ స్వాధీనం చేసుకుందని దీని ద్వారా ఉపాధి కరువై దళిత ప్రజలు తల్లడిల్లుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏరియా సహాయ కార్యదర్శి పి.వి.రమణ మాట్లాడుతూ గ్రామానికి సమీపంలో ఉన్న అట్లూరు రెవెన్యూ గ్రామపొలంలో ి మిలిటరీ వారి పేరుతో ఉన్న భూములు ఎప్పుడో రద్దు అయినందున ఈ భూములను వెంటనే వీరికి కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమావేశం అనంతరం మద్దూరు కాలనీ లోని అట్లూరు గోపయ్య ఆధ్వర్యంలో 22 కుటుంబాలు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంలో చేరాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అరవ శేషారెడ్డి. కాసల నిత్యపూజయ్య. శివ ప్రసాద్ రెడ్డి . నారాయణ. తదితరులు పాల్గొన్నారు,

# రైతన్న నీకోసం కార్యక్రమంపై అవగాహన సదస్సు

### మండల ప్రత్యేక అధికారి ఇదయతుల్లా.. ఎంపీడీవో సుబ్బారెడ్డి..

**దువ్వూరు, నవంబర్ 23:**
సోమవారం నుంచి రైతన్న నీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి ఇదాయతుల్లా, ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. దువ్వూరు ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవనంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఇదాయతుల్లా,


సత్య సాయి బాబాకు నివాళులు అర్పిస్తున్న ఆధికారులు


సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 24వ తేదీనుండి డిసెంబర్ 3వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి రైతులతో మాట్లాడుతారన్నారు ప్రభుత్వం నుంచి అందుతున్న లబ్ధి, రాయితీలు, ప్రభుత్వం వ్యవసాయ రంగానికి కల్పిస్తున్న ఉపయోగాలపై సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. సచివాలయ సిబ్బంది మండలంలోని రైతులకు ప్రభుత్వం సూచించిన సలహాలు ఈనెల 24వ తేదీనుండి డిసెంబర్ 3వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి రైతులకు వివరంగా తెలియచేయాలని తెలిపారు. తొలుత సత్య సాయి బాబా జన్మదిన సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

### ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రేరణ.. పదవ తరగతి విద్యార్థుల పరీక్షల సన్నద్ధతకు శిక్షణ..

**రోళ్ల, నవంబర్ 23 :**
నూతన సాంకేతికతను అందిపుచుకోవాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రేరణ కల్పించారు. ఇందులో భాగంగా పదవ తరగతి విద్యార్థుల పరీక్షల సన్నద్ధతపై శిక్షణ ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని మురళి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం రెండవ రోజు నూతన సాంకేతిక విద్య పై ఉపాధ్యాయులకు,విద్యార్థులకు తల్లిదండ్రులకు బెంగళూరు నుంచి విచ్చేసిన ఇంటర్ నేషనల్ లైఫ్ కోచ్ ఆరిఫ్ పాషా , సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ ట్రైనర్ అనిలా , కో ట్రైనర్ గురభ్ కుమార్ గారి బృందంచే శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థుల గురించి తెలియజేస్తూ వారి మనస్తత్వానికి అనుగుణంగా నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడిని తట్టుకొని, విద్యార్థులు శ్రద్ధగా చదవాలని మొబైల్, టి . వి . లాంటి సోషల్ మీడియా వాడకాన్ని, తగ్గించాలని, ఇంటి వద్ద తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని ప్రేరణ కలిగించారు. ఉపాధ్యాయులు నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా నూతన విద్యా విధానాలను తరగతిగదులలో అవలంబించి వారి అభివృద్ధికి తోడ్పడాలని అవగాహన కల్పించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షల గురించి ఎవరు కూడా ఒత్తిడికి లోను కాకుండా


ప్రత్యేక శిక్షణ బృందంతో ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల సూచనలను అనుసరించి చదవాలని, చదువును కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన జి. సన్న తిమ్మప్ప విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు చదువుకు మించిన ఆస్తి లేదని ప్రతి ఒక్కరూ ఇష్టపడి చదివితేనే అన్ని సాధ్యమవుతాయని తెలిపారు.దానికనుగుణంగా మురళి పాఠశాల ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి. సన్న తిమ్మప్ప,పాఠశాల ఏవో యోగానంద్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న శిక్షకులు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కల్పిస్తున్న శిక్షకులు


ముక్తియార్‌ను సన్మానిస్తున్న టీడీపీ మైనార్టీ నాయకులు

## ముక్తియార్‌ను సత్కరించిన మైనారిటీ నాయకులు

**దువ్వూరు , నవంబర్ 23:**
రాష్ట్ర షేక్ వెల్ఫేర్ బోర్డు సొసైటీ చైర్మన్ ఎన్నికైన వి ఎస్ ముక్తియార్ నీ ప్రొద్దుటూరులో తన కార్యాలయంలో ఆదివారం ఆయనకు పూలమాలలు,దుశాల్వలతో మైనారిటీ నాయకులు సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ముక్తి యార్ ను కలిసిన వారిలో దువ్వూరు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు తాహిర్ హుస్సేన్, చాపాడుకు చెందిన పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి అక్బర్ సలీం ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సిఎం చంద్రబాబు నాయుడు కార్యకర్తలను గుర్తించి తగిన సమయంలో తగిన న్యాయం చేయడం జరుగుతుందన్నారు. విఎస్ ముక్తియార్ ప్రొద్దుటూరు లో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. అలాంటి నాయకుని అధ్యక్షులు గుర్తించి తగిన న్యాయం చేయడం అందరికీ సంతృప్తి ఇచ్చిందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

## 27, 28 తేదీల్లో రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ

**బద్వేల్, నవంబర్ 23:**
బద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీ సమీపంలోని తెలుగు గంగ కాలనీలో నూతనంగా కోటి 30 లక్షల రూపాయల నిధులతో రామాలయాన్ని అత్యంత సుందరంగా అద్భుతంగా నిర్మించారు. ఈ నూతన రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యకమం ఈనెల 27, 28 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానకి హాజరు కావాలని కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రామ్ గోవింద్ రెడ్డికి తెలుగు గంగ రామాలయ కమిటీ సభ్యులు ఆహ్వానాలు అందించారు.. రామాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డికి ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమంలో తెలుగు గంగ రామాలయం కమిటీ సభ్యులు వంకెల పెద్ద పోలిరెడ్డి, అంకిరెడ్డి, పోన్నవోలు బ్రహ్మానంద రెడ్డి, టీచర్ సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, పల్లె సుబ్బారెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నాయకులకు ఆహ్వాన పత్రికలు అందిస్తున్న నిర్వాహకులు


నాయకులకు ఆహ్వాన పత్రికలు అందిస్తున్న నిర్వాహకులు


నాయకులకు ఆహ్వాన పత్రికలు అందిస్తున్న నిర్వాహకులు

## శుభకార్యంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి

**అట్లూరు నవంబర్ 23:**
మండలంలోని సోమేశ్వరపురం గ్రామానికి చెందిన నిమ్మకాయల ఎరికల్ రెడ్డి మహాలక్ష్మమ్మ దంపతుల కనిష్ట పుత్రుడు శ్రీనివాసుల రెడ్డి , లక్ష్మీ ప్రసన్న ల వివాహ మహోత్సవానికి బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ యువ నాయకుడుకే.రితీష్ కుమార్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కువైట్ ఎన్నారై బ్రహ్మానంద రెడ్డి నివాసంలో తేనేటి విందు లో పాల్గొన్నారు.నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ఇంచార్జ్ యువ నాయకుడు రితిష్ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షుడు పాపు దిప్పు మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కొత్తపు. మునిరెడ్డి, పెద్ద మునిరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,కెవి సుబ్బారెడ్డి, వెంగల్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గంగాగిరి రాజు తదితర తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



స్థానిక నేతలతో మాట్లాడుతున్న యువ నాయకుడుకే.రితీష్ కుమార్ రెడ్డి


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న యువ నాయకుడుకే.రితీష్ కుమార్ రెడ్డి

# రైతు సంక్షేమమే కూటమి లక్ష్యం

**అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం ..**
**మాజీ జెడ్పిటిసి, సీనియర్ నాయకులు దామా మహేశ్వరరావు ..**

**ఉదయగిరి(కొండాపురం), నవంబర్ 23:**
రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సూపర్ సిక్స్ పథకాలు అమలు లక్ష్యంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని మాజీ జెడ్పిటిసి సభ్యులు సీనియర్ నాయకులు దామా మహేశ్వర రావు కొనియాడారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ద్వారా రెండో విడత నగదు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేసిందని అన్నారు. ముఖ్యంగా కొండాపురం మండలంలో 7393 మంది రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా మూడు కోట్ల 69 లక్షల 65 వేల రూపాయలు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. అలాగే పిఎం కిసాన్ ద్వారా 2743 మంది రైతులకు 54 లక్షల 86 వేల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులను దగా చేసిందని అన్నారు. రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిలిపివేసి రద్దు చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు సంక్షేమ దిశగా అడుగులు వేస్తూ రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు పునః ప్రారంభించి రైతులను ఆదుకుంటున్నటువంటి ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ లోని కూటమి ప్రభుత్వం అని అన్నారు. బిందు సేద్యం, వ్యవసాయ పనిముట్లు, సాంకేతిక పరిజ్ఞానం, విత్తనాలు ఎరువులు, ప్రకృతి వైపరీత్యాలకు నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ ద్వారా అదనంగా రైతుకు ప్రయోజనం చేకూర్చడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించి రైతులు జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 45,275 మంది రైతులకు సుమారు 30 కోట్ల 18 లక్షల రూపాయలు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధులు జమ చేయటం జరిగిందని అన్నారు. గతంలో కంటే రైతులకు అత్యధిక ప్రయోజనం కల్పిస్తుంది కూటమి ప్రభుత్వం అని అన్నారు. అలాగే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక చొరవతో పంట కాలువలు మరమ్మతులు చేపట్టడం చెరువులు అభివృద్ధి చేయటం వంటి కార్యక్రమాలు చేపట్టే రైతులు ప్రయోజనాలు కోసం ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఉపాధి హామీ ద్వారా పాడి రైతులకు మినీ గోకులం షెడ్లు గొర్రెలు మేకలు పెంపకం దారులకు గోకులం షెడ్లు, కోళ్ల ఫారాలకు షెడ్లు వంటి పథకాల ద్వారా రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూరుస్తుందని కొనియాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అత్యధిక ఫలితాలు ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు అత్యధిక సంక్షేమ ఫలాలు అందిస్తున్నటువంటి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సారథ్యంలో నియోజకవర్గంలో నూతన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా రైతులకు మరింత మేలు జరిగే అవకాశం ఉందని అందుకోసం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో నూతన పారిశ్రామిక అభివృద్ధి చేపట్టాలని అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దటమే ఆయన లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని అందుకోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా వస్తున్నటువంటి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నియోజవర్గ ప్రజలకు అందించడానికి కృషి చేస్తున్నారని అన్నారు.



# రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ

**అన్నదాతలకు పెట్టుబడి సహాయం పెంపు..**
**సూపర్ సిక్స్ అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం ..**
**నియోజకవర్గ సీనియర్ నాయకులు**
**గొడుగులూరి మాలకొండ రాయుడు..**

**ఉదయగిరి(వరికుంటపాడు), నవంబర్ 23:**
రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సూపర్ సిక్స్ పథకాలు అమలు లక్ష్యంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరిగిందని నియోజకవర్గ సీనియర్ నాయకులు గొడుగులూరి మాలకొండ రాయుడు అన్నారు. ముఖ్యంగా వరికుంటపాడు మండలంలో 10,795 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ ద్వారా మూడు కోట్ల 82 లక్షల 76 వేల రూపాయలు రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేసి రైతులకు పెట్టుబడి సహాయం అందించడం జరిగిందని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో రైతులను దగా చేసిందని అన్నారు. రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిలిపివేసి రద్దు చేసిందని తెలిపారు.బిందు సేద్యం, వ్యవసాయ పనిముట్లు, సాంకేతిక పరిజ్ఞానం, విత్తనాలు ఎరువులు, ప్రకృతి వైపరీత్యాలకు నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ ద్వారా కూటమి ప్రభుత్వం అదనంగా రైతుకు ప్రయోజనం చేకూర్చడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించి రైతులు జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 45,275 మంది రైతులకు సుమారు 30 కోట్ల 18 లక్షల రూపాయలు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధులు జమ చేయటం జరిగిందని అన్నారు. గతంలో కంటే రైతులకు అత్యధిక ప్రయోజనం కల్పిస్తుంది కూటమి ప్రభుత్వం అని అన్నారు. అలాగే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక చొరవతో పంట కాలువలు మరమ్మతులు చేపట్టడం చెరువులు అభివృద్ధి చేయటం వంటి కార్యక్రమాలు చేపట్టే రైతులు ప్రయోజనాలు కోసం ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేస్తున్నారని తెలిపారు.నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు అత్యధిక సంక్షేమ ఫలాలు అందిస్తున్నటువంటి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సారథ్యంలో నియోజకవర్గంలో నూతన పరిశ్రమంలో భాగంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల, ఎంఎస్ ఎంఈ పార్కులు ద్వారా రైతులకు,ప్రజలకు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మేలు జరిగే అవకాశం ఉందని అందుకోసం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో నూతన పారిశ్రామిక అభివృద్ధి చేపట్టాలని అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దటమే ఆయన లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని అందుకోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు.



# సత్య సాయి ప్రబోధనలు సమాజానికి స్ఫూర్తి

**ఘనంగా సత్యసాయి శతజయంతి వేడుకలు**
**మండల ప్రత్యేక ఆహ్వానితులు తిరుపతి రావు ..**

**హిరమండలం, నవంబర్ 23:**
హిరమండలం ప్రేమ సాయి వృద్ధాశ్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత వర్ష జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక ఆహ్వానితులు టి.తిరుపతిరావు మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి బాబా ప్రబోధనలు నేటి సమాజానికి,యువతకు, ఎంతో స్ఫూర్తి యిస్తాయని, సత్య ,ధర్మ ,శాంతి, ప్రేమ అహింసా, మార్గాలు బాబా బోధనలో మిళితమై ఉన్నాయని తెలిపారు.అందరినీ ప్రేమించు అందరినీ సేవించు అనే వాక్యము వేద ఉపనిషత్తుల సారాంశం మని అన్నారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పి బుచ్చిబాబు, తహసీల్దార్ యెన్ని జోగారావు, ఎంపీడీఓ రఘు పాత్రని కాళీ ప్రసాద్, ఆశ్రమ కమిటీ అధ్యక్షులు ఏ అబ్బాయి, సమన్వయకర్త ఎస్ సాయిబాబా, జోనల్ కన్వీనర్ చంటి మాస్టారు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండలం ప్రత్యేక ఆహ్వానితులు తిరుపతి రావు
సత్యసాయి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# అభయాంజనేయ స్వామి ఆలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి..**

**ఆత్మకూరు. నవంబర్ 23.**
ఆత్మకూరు మినీ బైపాస్ రోడ్డు సమీపంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ వంశపారంపర్య కుటుంబ సభ్యునిగా కాటంరెడ్డి రవీంద్రారెడ్డి ప్రమాణ స్వీకారానికి హాజరైన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి ఆ నం మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వంశపారపర్య అధ్యక్షుడిగా రవీంద్రారెడ్డికి ఆలయ అభివృద్ధి బాధ్యతలను అప్పగిచామన్నారు. తెలిపారు. రవీంద్రారెడ్డి చిత్తశుద్ధితో పనిచేసే ప్రతి ఒక్కరిపై ఈ అభయాంజనేయ స్వామి దివ్య ఆశీస్సులు ఉండేలాగా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో ఈ ఆలయానికి పాలకమండలి సభ్యులను నియమించటం జరుగుతుందని మంత్రి రామ్ నారాయణ రెడ్డి తెలిపారు. ఓటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు అదే విధంగా నియోజకవర్గంలోని



మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



అభయాంజనేయ స్వామి ఆలయం వంశపారపర్య అధ్యక్షుడు రవీంద్రారెడ్డిని సన్మానించిన మంత్రి ఆనం

ఆత్మకూరును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి గొప్ప పేరు తెలుసుకోవాల్సిన బాధ్యత ఎంతో తనపై ఉన్నదని డిసెంబర్ గుర్తు చేశారు. మినీ బైపాస్ రోడ్డు 100 అడుగులతో నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేలాగా అన్ని విధాల పనులను శ్రీకారం చుట్టేందుకు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగేందుకు అధికా రయం పరిస్థితి చేయాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి చిత్తశుద్ధితో అభివృద్ధి పనులు శ్రీకారం చుస్తున్నామని ఆయన తెలిపారు దేవాలయాలకు సంబంధించి పునర్నిర్మానంలో పురాతన ఆలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ప్రతి గుడిలోనూ భగవంతునికి ఆరాధన రూపదీప నైవేద్యం కోసం పదివేల రూపాయలు నిధులు కూడా మంజూరు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆధ్యాత్మిక శోభతో ఆలయ వెలుగుండేలా ఎన్ డి ఏ కూటము ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు జనసేన. పార్టీ నాయకులు బిజెపి నాయకుడు పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకు ప్రారంభించిన మంత్రి ఆనం

**సంగం, నవంబర్ 23:**
సంగంలోని గాంధీ జన సంఘం వద్ద జాతీయ రహదారి పక్క టిడిపి నాయకులు అన్నారెడ్డి పాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసుల రెడ్డి ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది. పెట్రోల్ బంకు ప్రారంభానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. పెట్రోల్ బంకు వద్ద ప్రత్యేక పూజలు



బంకు ప్రారంభం అయిన అనంతరం తన కారుకి స్వయంగా పెట్రోల్ పట్టుకుంటున్న మంత్రి ఆనం



ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రిని ఘనంగా స్వాగతం పలుకుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

నిర్వహించి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. నూతన పెట్రోల్ బంకును ప్రారంభించిన అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్వయంగా కారుకు పెట్రోల్ పట్టుకుని డబ్బులు చెల్లించారు. ఈ సందర్భంగా మంత్రి బంకుకు సంబంధించి పెట్రోలు డీజిల్ వివరాలడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా చెల్లించే విధానాలపై వివరాలకి తెలుసుకున్నారు పనిచేస్తున్న కూలీలకు సంబంధించిన వేతనాలపై కూలీలతో మంత్రి సంభాషించారు. తొలుత మంత్రి ఆనం రాంనారాయణరెడ్డికి వేద పండితులు మధ్య ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తుకు బాటలు వేద్దాం

**జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్..**

**పెద్దపప్పూరు, నవంబర్ 23:**
పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన బాధ్యత ఇటు అధ్యాపకులపై అటు తల్లిదండ్రులపై ఎంతో ఉందని పెద్దపప్పూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకర ప్రసాద్ పేర్కొన్నారు. ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతుండడంతో మండలంలోని చాగల్లు, తబ్జుల గ్రామాల్లోని విద్యార్థుల ఇళ్లకు ఆయన ఆదివారం స్వయంగా వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రతి స్టూడెంట్ ఉత్తమ ఫలితాలు సాధించాలన్న కోరిక అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ఉంటుందన్నారు. ఉత్తమ ఫలితాలు రావాలంటే ఇంటిపట్టున ఉండి చదువుకోవాలని పిల్లలకు చెప్పాలన్నారు. గత కొన్ని ఏళ్లుగా జూనియర్ కళాశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నామని, ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా స్థాయిలో పేరు తేవాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు వచ్చి ఎలాంటి సందేహం ఉన్న, పిల్లలు ఎలా చదువుతున్నారు, వారి ప్రవర్తన ఎలా ఉందన్న విషయం అడిగి తెలుసుకోవచ్చన్నారు. విద్యా బోధనపరంగా జూనియర్ కళాశాలలో అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. పిల్లల ప్రవర్తన సరిగా లేని తరుణంలో కుటుంబ సభ్యులకు తెలియజేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాలలో నిర్వహించే పేరెంట్స్ మీటింగ్‌కి కొందరు పిల్లల తల్లిదండ్రులు రాకపోవడంతో తానే స్వయంగా వచ్చినట్లు ఆయన తెలిపారు.



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్

# ఘనంగా శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు

**శ్రీ సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో**
**మహిళలకు చీరలు పంపిణీ..**
**అన్నప్రసాద వితరణ...**

**బెళుగుప్ప, నవంబర్ 23:**
బెళుగుప్పలో ఆదివారం శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం ఉదయం బెళుగుప్ప లోని శ్రీ సత్యసాయి భజన



పేదలకు చీరలు ఉచితంగా అందించి, అన్నప్రాసాద వితరణ చేసిన శ్రీ సత్యసాయి భజన మండలి సభ్యులు



శ్రీ సత్యసాయి చిత్ర పటానికి పూజలు నిర్వహించిన భక్తులు

మందిరం లో శ్రీ సత్యసాయి స్వామి భక్తుల ఆధ్వర్యంలో స్వామి వారి శత జయంతిని పురస్కరించుకొని స్వామి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు, భజన లు నిర్వహించారు.అనంతరం గ్రామం లోని పేదలకు ఉచితంగా చీరలను అందచేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఇండ్లు మంజూరుకు దరఖాస్తు చేసుకోండి

**యువ నాయకులు మార్నేని రామకృష్ణ**

**ఉదయగిరి(వరికుంటపాడు) నవంబర్ 23 :**
వరికుంటపాడు మండలంలోని ఇండ్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సారధ్యంలో నూతన ఇండ్లు మంజూరుకు ప్రభుత్వం దరఖాస్తుకు అవకాశం కల్పించారని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మార్నేని రామకృష్ణ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేస్తుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఇల్లు లేని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు స్థానికంగా సచివాలయంలో ఉద్యోగస్తులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్థానిక గ్రామాలలోని నాయకులను సంప్రదించి అధికారుల చేత నవంబర్ 30 వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన సారధ్యంలో నూతన ఇల్లు మంజూరు వచ్చినటువంటి అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# ఇండ్లు మంజూరుకు దరఖాస్తు చేసుకోండి

**సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి ..**

**ఉదయగిరి(వింజమూరు), నవంబర్ 23:**
మండలంలోని ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సారధ్యంలో ప్రభుత్వం నూతన ఇంటి కాలనీ మంజూరుకు దరఖాస్తుకు అవకాశం కల్పించిందని సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేస్తుందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సొంత ఇల్లు లేని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలు స్థానికంగా సచివాలయంలో ఉద్యోగస్తులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించిందని లబ్ధిదారులు అధికారులను,స్థానిక నాయకులను సంప్రదించి ఈనెల నవంబర్ 30 వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన సారధ్యంలో ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకొని సొంతింటి కల నెరవేర్చుకోవాలని కోరారు.



# సీఎం చంద్రబాబుకు ఘనంగా వీడ్కోలు

**పుట్టపర్తి, నవంబర్ 23:**
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకల్లో పాల్గొని తిరిగి విజయవాడకు పుట్టపర్తి నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత,కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు ,ఎమ్మెస్ రాజు కందికుంట వెంకటప్రసాద్ , అమిలినేని సురేంద్రబాబు ,బండారు శ్రావణి,ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ,బిజెపి నేతలు సోమ గుట్ట విష్ణువర్ధన్ రెడ్డి, జన సేన నాయకులు పత్తి చంద్రశేఖర్,అబ్దుల్లా ,కొత్త చెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, టీడీపీ నాయకులు సామకోటి ఆదినారాయణ, బోయ రామాంజనేయులు,గంగాధర్ నాయుడు, రామారావు, విజయ కుమార్, శ్రీరామ్ రెడ్డి,సురేష్ చౌదరి ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు జిల్లా ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికారు.

# తెలంగాణ ముఖ్యమంత్రికి ఘనంగా వీడ్కోలు

**పుట్టపర్తి, నవంబర్ 23:**
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలు ముంగించుకోని తిరిగి పుట్టపర్తి నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ కు బయలుదేరిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత,కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్,ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు ,ఎమ్మెస్ రాజు కందికుంట వెంకటప్రసాద్ , అమిలినేని సురేంద్రబాబు ,బండారు శ్రావణి,ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ,బిజెపి నేతలు సోమ గుట్ట విష్ణువర్ధన్ రెడ్డి, జన సేన నాయకులు పత్తి చంద్రశేఖర్,అబ్దుల్లా ,కొత్త చెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, టీడీపీ నాయకులు సామకోటి ఆదినారాయణ, బోయ రామాంజనేయులు,గంగాధర్ నాయుడు, రామారావు, విజయ కుమార్, శ్రీరామ్ రెడ్డి,సురేష్ చౌదరి ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు జిల్లా ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికారు.





# వచ్చే సంక్రాంతికే రాజాసాబ్



ఇక వచ్చే సంక్రాంతికి ది రాజా సాబ్ రిలీజ్ కు సిద్ధమవుతుంది. ఎప్పటినుంచో ప్రమోషన్స్ మొదలుపెట్టమని అభిమానులు కోరగా కోరగా ఎట్టకేలకు మేకర్స్ ఇప్పుడు స్టార్ట్ చేశారు. అందులో భాగంగానే రాజాసాబ్ నుంచి రెబల్ సాబ్ సాంగ్ ను రిలీజ్ చేశారు. ఉదయం నుంచి ఈ సాంగ్ కోసం అభిమానులు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూసారు. ఇక ఆ ఎదురుచూపులు వర్త్ లానే ఉంది ఈ సాంగ్.చాలాకాలం తరువాత ప్రభాస్ ను ఈ రేంజ్ స్టైలిష్ లుక్ లో చూస్తున్నాం అన్నదానికన్నా డార్లింగ్.. స్టెప్స్ వేయడం మాత్రం అభిమానులను ఓ రేంజ్ లో సంతోషపెట్టాయి. లిరిక్స్ అన్ని ప్రభాస్.. తన కాబోయే భార్య కోసం ఎదురుచూస్తున్నట్లు రాసిన్నట్లు ఉన్నాయి. నిజం చెప్పాలంటే బయట కూడా డార్లింగ్ కు ఈ సాంగ్ పర్ఫెక్ట్ గా సెట్ అవుతుంది. పాన్ ఇండియా నెంబర్ 1 బ్యాచిలర్ నాటో వచ్చే లైన్ అయితే నెక్స్ట్ లెవెల్.రామజోగయ్య శాస్త్రి.. డార్లింగ్ కి తగ్గట్లు లిరిక్స్ అందించాడు. ఇక ఈ సాంగ్ ను సంచిత్ హెగ్డే నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లాడు. వీడియోలో రాజా నీ స్వాగ్ సూపర్ అంటూ వచ్చే లిరిక్స్ కి ప్రభాస్ వర్షం దగ్గర నుంచి కల్కి వరకు ఉన్న లుక్స్ కటౌట్స్ చూపించి ఫ్యాన్స్ అంచనాలను ఇంకా పెంచేశారు. ఈ సాంగ్ లో ప్రభాస్ తో రిద్ది ఆడిపాడింది. ఎన్నో ఏళ్లుగా ఆకలితో ఉన్న డార్లింగ్ ఫ్యాన్స్ కి మారుతీ ఫుల్ మీల్స్ ఈ సాంగ్ తో పెట్టాడు అని చెప్పొచ్చు. ప్రస్తుతం ఈ సాంగ్ నెట్టింట వైరల్ గా మారింది.

# దయాకర్‌కు ఫోటో ఛాన్స్ ఇవ్వని బ్రహ్మీ



వివాదాలకు ఆమడ దూరంలో ఉండే బ్రహ్మానందంతాజాగా ఒక వివాదంలో ఇరుక్కున్నారు. గతరాత్రి నుంచి సోషల్ మీడియాలో ఆయనపై ట్రోల్స్ రావడం మొదలయ్యాయి. అసలు ఏమైందంటే.. గతరాత్రి కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కి ఇండస్ట్రీలో 50 వసంతాలు పూర్తి కావడంతో ఆయన కుమారుడు మంచు విష్ణు ఒక పెద్ద ఈవెంట్ ను నిర్వహించాడు. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు అంతా హాజరయ్యారు. ఇక బ్రహ్మానందంకు మోహన్ బాబు కు ఉన్న స్నేహం ఎలాంటిదో అందరికీ తెల్సిందే. బయటకు వస్తే బ్రహ్మీ ఏ రేంజ్ లో కామెడీ చేస్తాడో కూడా అందరికీ తెలుసు. ఈ వేడుకలో కూడా అదే జరిగింది.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు కూడా ఈ వేడుకకు హాజరయ్యారు. ఇక వేడుకలో బ్రహ్మానందం వెళ్తుండగా.. ఎర్రబెల్లి ఫోటో దిగుదాం రండి అని బ్రహ్మీని అడగ్గా .. ఆయన వద్దండి అని తిరస్కరించారు. అయితే ఎర్రబెల్లి.. బ్రహ్మీ చెయ్యిపట్టుకోని మరోసారి రమ్మని అడగ్గా .. బ్రహ్మీ చెయ్యి విదిలించుకుని వెళ్లిపోవడం.. ఎర్రబెల్లి ముఖం ఎర్రబడడం వీడియోలో కనిపించింది. ఆ వీడియో కాస్తా వైరల్ అయ్యింది. కొందరు బ్రహ్మీపై ట్రోల్ కూడా చేశారు.

ఇక ఈ ట్రోల్స్ పై, ఆ ఘటనపై బ్రహ్మీ స్పందించాడు. ఎర్రబెల్లితో తన స్నేహం 30 ఏళ్ళ నాటిది అని, ఆయనతో ఉన్న చనువుతో అలా మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ' అందరికీ నమస్కారం. ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక వీడియో చూసి నవ్వుకున్నాను. మోహన్ బాబు ఫంక్షన్ కి వెళ్తున్నప్పుడు, లేట్ అయ్యిందని నేను హడావిడిగా వెళుతున్నాను. అంతలోనే దయా అన్న ఎదురయ్యాడు. ఏదో పిచ్చాపాటి మాట్లాడుకున్నాకా రా అన్నా ఫోటో తీసుకుందాం అని అన్నాడు. వద్దండి.. ఫోటో వద్దు ఏం వద్దు అని లోపలి వెళ్ళిపోయాను.దాన్ని కొంతమంది మిత్రులు అపార్థం చేసుకొని ఏదేదో అనుకుంటున్నారు. దయాకర్ తోటి నాకు 30 ఏళ్ళ సంబంధం ఉంది. మంచి మిత్రులం. చాలా మాట్లాడుకున్నాం. అటువంటింది. ఆయనతో ఉన్న చనువు కొద్దీ.. ఉండండి.. అని పక్కకి ఇలా అంటే.. దానిని నేనేది కావాలని తోసిన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఉదయమే దయా అన్నా కూడా కాల్ చేసి మాట్లాడుకున్నాం. ఆ వీడియో చూసి నవ్వుకున్నాం ఈ విషయాన్నీ అందరూ ఎక్కడ అపార్థం చేసుకుంటారో అని.. క్లారిటీ ఇవ్వడానికి ఈ వీడియో చేశాను'

# ప్రారంభం కానున్న ప్రభాస్ స్పిరిట్

ఎప్పుడెప్పుడా అని ఎదుచూసిన సమయం వచ్చేసింది. ఎట్టకేలకు ప్రభాస్ సందీప్ రెడ్డి వంగా బోలో వస్తున్న స్పిరిట్ పూజా కార్యక్రమం నేడు ఘనంగా జరిగింది. హీరో మెగాస్టార్ చిరంజీవి ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశాడు. సందీప్ రెడ్డి వంగాకు.. చిరంజీవి అంటే ఎంతో ఇష్టమని అందరికీ తెల్సిందే. ఆయన చేతుల మీదగాని క్లాప్ కొట్టించి సినిమాను మొదలుపెట్టించారు. ఇక ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.ఇక ఈ ఫోటోలలో సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ టీమ్ మొత్తం చిరుతో కలిసి ఒక ఫోటో దిగారు. అందులో ఇద్దరు స్టార్ వారసులు కనిపించడం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. మొదటి నుంచి ఈ సినిమాకు ఇద్దరు స్టార్ వారసులు పనిచేస్తున్నారు అంటూ వార్తలు వచ్చిన విషయం తెల్సిందే. వారు ఎవరో కాదు.. మాస్ మహారాజా రవితేజ తనయుడు మహాధన్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ తనయుడు రిషి. వీరిద్దరూ సందీప్ రెడ్డి కింద అసిస్టెంట్స్ గా పనిచేయనున్నారు.సాధారణంగా హీరో కొడుకు హీరోగా మారడం చూస్తూనే ఉన్నాం. కానీ, మహాధన్ మాత్రం కొద్దిగా రూటు మార్చి డైరెక్షన్ లో మెళుకువలు నేర్చుకోవాలని ఆరాటపడుతున్నాడు. అందుకే తండ్రి దగ్గర నటన కాకుండా సందీప్ దగ్గర డైరెక్షన్ నేర్చుకోవడానికి సిద్ధమయ్యాడు. ఇక రిషి సైతం త్రివిక్రమ్ దగ్గర కాకుండా సందీప్ దగ్గర నేర్చుకుంటున్నాడు. మరి ఈ ఇద్దరు స్టార్ వారసులు తమ మొదటి సినిమాతో ఎలాంటి విజయాన్ని అందుకుంటారో చూడాలి.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.